# ఏజెన్సీ ప్రజల సమస్యలను పరిష్కరించాలి

- పోలీసు అధికారులు నిత్యం అందుబాటులో ఉండాలి
- ఎస్పీ రోహిత్ రాజు





**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను అక్కడ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు. సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, టేకులపల్లి సీఐ సురేష్, ఎస్సై రతీష్, టిఎస్ఎస్పీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత


# కేంద్రాలు తోడ్పాటును ఇస్తున్నాయి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల కేంద్రాన్ని (భవిత ) జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ శుక్రవారం సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగింది, స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్భంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐటిఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.



# నవభూమి

జిల్లా అనుబంధం

22 ఫిబ్రవరి,2025 శనివారం పేజీలు:12

www.epaper.navabhoomi.in


# మంచినీటి సమస్య ఉందా

- ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:**-త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా, మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా, అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితే స్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు. మీ ఫిర్యాదు రాష్ట్ర కార్యాలయంలో రికార్డ్ అవుతుందని తర్వాత అక్కడి అధికారులు ఆ సమస్యను సంబంధిత జిల్లా గ్రామీణ నీటి సరఫరా అధికారికి తెలుపుతారు. ఆ అధికారి సంబంధిత అధికారిని క్షేత్రస్థాయికి పంపి సమస్య పరిష్కారానికి కృషిచేస్తారు అని అన్నారు. సమస్య పరిష్కారమైన తర్వాత ఆ విషయాన్ని జిల్లా అధికారి తిరిగి రాష్ట్ర కార్యాలయానికి తెలుపుతారు.టోల్ ఫ్రీ నంబర్ కార్యాలయం అధికారులు ఫిర్యాదుదారునికి ఫోన్ చేసి సమస్య పరిష్కారమైందా లేదా? అని ధ్రువీకరించుకుంటారు అని కలెక్టర్ తెలిపారు

## పెద్దమ్మ తల్లికి ఘనంగా పంచా

# అమృతాభిషేకం

**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం – జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము ( పెద్దమ్మ గుడి) లో శుక్రవారం పురస్కరించుకొని అమ్మవారికి పంచా అమృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో దేవస్థాన అర్చకులు భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు కుంకుమ గాజులు హారతి సమర్పించి అనంతరం దేవాలయములోని అమ్మవారి మూల విరాట్ కు పంచా అమృతాలతో అభిషేకం పంచ హారతులు నివేదన నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు. శ్రీ అన్నపూర్ణా కాశీ విశ్వేశ్వర స్వామివారి సమేత మహాశివరాత్రి మహోత్సవాలకు ముస్తాబవుతున్న ఆలయం శ్రీ కనకదుర్గ దేవస్థానం( పెద్దమ్మ గుడి ) ఆవరణములో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ



విశ్వేశ్వర స్వామివారి ఆలయంలో మహాశివరాత్రి పురస్కరించుకొని త్రయాహ్నిక దివ్య కళ్యాణ మహోత్సవం, ఆలయ వక్షోత్సవం ఈనెల 25 నుండి 27 వరకు వైభవంగా నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం అభిషేకం అనంతరం అష్టోత్తర పూజ మహాన్యాస పారాయణం సాయంత్రం 4 గంటలకు మూలమంత్ర హోమం విశ్వేశ్వరునికి ప్రీతిగా రుద్ర హోమం, మృత్యుంజయ హోమం 7 గంటలకు శ్రీ స్వామివారి అమ్మవారి ఉత్సవమూర్తులను వాహనములపై కళ్యాణ మండపమునకు తీసుకొని వచ్చి, రాత్రి 11:30గంటలకు శ్రీ స్వామి వారి కళ్యాణం రాత్రి 12 గంటలకు లింగోద్భావ కాలంలో అభిషేకం నిర్వహించనున్నారని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి తెలిపారు

# టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బాలమేళా






**టేకులపల్లి ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:**–టేకులపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ బాలమేళాలో కాంప్లెక్స్ పరిధిలోని 12 ప్రాథమిక పాఠశాలలు పాల్గొన్నాయి. విద్యార్థులు తయారు చేసిన టీచింగ్, లెర్నింగ్ మెటీరియల్ ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ జగన్ ప్రారంభించారు. కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి భానోత్ లక్ష్మ, హెచ్ఎంలు సుజాత, వెంకట్రావ్, వెంకయ్య, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ బాలమేళాలో మొదటి బహుమతి బేతంపూడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, ద్వితీయ బహుమతి రేగుల తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, తృతీయ బహుమతి తడికలపూడి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు సాధించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ లు, నృత్యాలు, పాటలు ఎంతో అలరించాయి.

# మాస్ లైన్ పార్టీ చర్ల మండల కార్యదర్శిగా పాలెం సుక్కయ్య ఎన్నిక





**చర్ల ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్లలో మండల పార్టీ ముఖ్యమైన సభ్యులతో చర్లలో పార్టీ కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం జరిగింది. దీనికి కామ్రేడ్ పాలెం చుక్కయ్య అధ్యక్షత వహించారు. సమావేశానికి ముందు చుక్కయ్య జెండా ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కె. రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. రైతు పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి. ఆదుకోలేక పోతున్నాయని ఆరోపించారు, మిర్చి కింటాకు 24 వేల నుండి 9వేలకు పడిపోయిన పట్టించుకోలేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్వామినాథన్ సిఫారసుల ప్రకారం కింటాకు 35000 ధర కల్పించి ప్రభుత్వ కొనుగోలు చేయాలని అక్రమ వ్యాపారుల దోపిడీని అరికట్టాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు కెచల కల్పన, డివిజన్ నాయకులు దాసరి సాయన్న, మునిగిలా శివ ప్రశాంత్, సిమిడి సుజాత. నూతన మండల కార్యదర్శి పాలెం చుక్కయ్య మాట్లాడుతూ మండలంలో మాస్ లైన్ ఉద్యమం అభివృద్ధికి పాటుపడదామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలెం నాగరాజు, తన్నూరి లక్ష్మి, సరళ, కల్లూరు కృష్ణ కల్లూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలకొచ్చే ప్రయోజనాలకు అడ్డుపడితే జాతి క్షమించదు

- వర్గీకరణకు అడ్డుపడేది మంద కృష్ణ మాదిగే
- తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి ఆరోపణ



**ఖమ్మం, నవభూమి ఫిబ్రవరి 21 :** ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగజాతి గత 30 ఏళ్లుగా నిరంతర పోరాటాలతో ఉద్యమం చేసిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే వర్గీకరణ పైన మాదిగలో తీవ్రమైనటువంటి అసహనం, అనుమానం వ్యక్తమవుతుంది. మాదిగలు చాలా నైరాశ్యంలో ఉన్నారు. దీనికి కారణం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగే. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి ప్రారంభం ఆయనే, నేడు అడ్డుపడేది ఆయనే అని తెలంగాణ మాదిగ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షులు పిడమర్తి రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో విడమర్తి రవి మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ పై ఆగస్టు 1న సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణను అమలు చేసి తీరుతామని ప్రకటించారన్నారు. వర్గీకరణ పై శాస్త్రీయబద్ధంగా జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ వేసి ఫిబ్రవరి 4న ఆమోదం చేశారు. దానిని చట్టం చేయాలి చట్టం చేస్తే వర్గీకరణ ఉద్యమం పరిసమాప్తమవుతుంది. అయితే తనకు ఇక పని ఉండదని, తన పని ముగిసిపోతుందని, తన కార్యకర్తలకు పనికి ఆహార పథకం ఉండదని ఆ బాధలో కృష్ణ మాదిగ తిరుగుతున్నాడన్నారు. పాము తన పిల్లలను తానే తిన్నట్టు ప్రారంభించిన ఉద్యమానికి తానే అడ్డుపడుతూ వర్గీకరణ ఉద్యమానికి నేడు విలన్ గా కృష్ణ మాదిగ నిలిచాడు. జీవితాంతం వర్గీకరణ ఉద్యమం సాగాలని జాతిని, అంబేద్కర్ వాదాన్ని అగ్రకులాలకు, మనువాదకు తాకట్టుపెట్టే కుట్ర చేస్తున్నాడని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ వర్గీకరణ ఏడు శాతం అయితే మాదిగలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చింది తొమ్మిది శాతం ఇచ్చాడన్నారు. కృష్ణ మాదిగ ముఖ్యమంత్రిని కలిసేటప్పుడు మాదిగ మేధావులు కళాకారులను ఎందుకు తీసుకు పోలేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు తీసుకుని ఓట్లు వేయమని చెప్పిన నీవు బిజెపి మాదిగలకు ఏం చేసిందో చెప్పాలని నిలదీశారు. పార్లమెంట్లో చట్టం ఎందుకు చేయలేదో చెప్పాలని విమర్శించారు. నేడు మాలలతో కలిసి కూడా వర్గీకరణను ఆపే కుట్ర మందకృష్ణ మాదిగ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా మాదిగలకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందని కృష్ణ మాదిగ కుట్ర పూరిత ఉద్యమాన్ని నమ్మొద్దని హితవు పలికారు. వచ్చే అసెంబ్లీలో వర్గీకరణను చట్టం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మట్టే గురుమూర్తి : వర్గీకరణ ఉద్యమం ముగిసింది. మాదిగ జాతిని రాజ్యాధికారం వైపు నడిపించేందుకు మందకృష్ణ మాదిగ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీస్ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశామని ఇకనైనా మాదిగ జాతి మేలు కోసం ఇతర సంఘాలను కలుపుకొని రాజ్యాధికారం వైపు ఉద్యమాన్ని నడిపించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్, బహుజన నాయకులు నకరికంటి సంజీవరావు, కొరకొప్పు రామారావు, రాయల రాంబాబు, మోదుగు జోగారావు, వీరస్వామి, విజయ్, మురళి, భుజంగరావు, నాగరాజు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పథకం నుండి అంగన్వాడి కేంద్రాలను మినహాయించాలి



**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** పీఎం శ్రీ పథకము నుండి అంగన్వాడి కేంద్రాలను మినహాయించాలని ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాలలోనే నిర్వహించాలని ఐసిడిఎస్ ను బలహీనపరిచే నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలి తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కార్యదర్శి జి .పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పిఎం శ్రీ పథకం కింద చర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల కుదునూరు గ్రామంలో ఉన్న రెండు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ కి తరలిస్తున్నారు అంగన్వాడి కేంద్రాల నుండి తీసుకెళ్లిన పిల్లలకు క్రీ ప్రైమరీ విద్య బోధనకు ప్రత్యేకంగా టీచర్ హెల్పర్ నియమిస్తున్నారని ఇలా చేయటం ద్వారా అంగన్వాడీ కేంద్రాలు నిర్వీర్యమవుతాయని ఐసిడిఎస్ లక్ష్యం బలహీన పడుతుందని,ఐదు సంవత్సరాలలోపు పిల్లలు అంగన్వాడి కేంద్రాలలోనే ఉండాలనే ఐసిడిఎస్ నిబంధనలకు పిఎం శ్రీ పథకం పూర్తి విరుద్ధం కాబట్టి పీఎం శ్రీ పథకం నుండి అంగన్వాడీ కేంద్రాలు మినహాయించాలని, ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడీ కేంద్రాలలోనే కొనసాగించాలని, పీఎం శ్రీ కింద కేంద్ర ప్రభుత్వం కేటాయించే ఈ నిధులను అంగన్వాడి కేంద్రాలకే కేటాయించాలని అన్నారు. ఇప్పుడు ఉన్న టీచర్స్ కు కనీస వేతనాలు ఇవ్వకుండా ప్రమోషన్ ఇచ్చి టీచర్స్ కు సంవత్సరం కావస్తున్న పూర్తి జీతం చెల్లించలేని ప్రభుత్వం ఎందుకు ఇట్లాంటి కొత్త పథకాలు పెడుతున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఐసిడిఎస్ ను పటిష్టపరచాలని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కాగ్ నివేదిక సుప్రీంకోర్టు,అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు చెబుతున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐసిడిఎస్ ను బలోపేతం చేయకపోగా ఇట్లాంటి నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకోవద్దని విమర్శించారు. ప్రస్తుతం అంగన్వాడి సెంటర్లకు 30 నెలలు నిండిన పిల్లలను మా బడి నుండి ఆటపాటలు, విద్య అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించడం జరుగుతుంది కానీ ఇప్పుడు పీఎం శ్రీ కేంద్రాలు ప్రారంభమైతే అంగన్వాడి కేంద్రాలు మూతపడే పరిస్థితి వస్తుందన్నారు. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి పీఎం శ్రీ సెంటర్లను ప్రారంభించడం కంటే అవే నిధులు అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించి బలోపేతం చేయటం మంచిదని సూచించారు తక్షణమే ఈ పీఎం శ్రీ పథకాన్ని రద్దు చేయాలని ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడి కేంద్రాల్లోనే నిర్వహించాలని నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని పి ఎం సి కింద ప్రత్యేక సిబ్బందిని నియమించకుండా ఉన్న అంగన్వాడి టీచర్స్ ను వెల్ పర్సన్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాడ్యూటీ చట్టం ప్రకారం రిటైర్మెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈ వెంకటమ్మ, సిఐటియు మండల కన్వీన ర్ రాధాకుమారి, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శి లు కళావతి, ఫాతిమా, సావిత్రి, కృష్ణవేణి, అచ్చమ్మ, కృష్ణకుమారి, కమలమనోహరి, కుమారి, జానకమ్మ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డిని గెలిపించండి

## బిజెపి చర్ల మండల అధ్యక్షుడు నూప రమేష్ వినతి



**చర్ల ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో బిజెపి స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో శాసన మండలిలో ప్రజల గొంతుక బలంగా వినిపించడానికి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని బిజెపి మండల అధ్యక్షులు నూప రమేష్ అన్నారు. ఈ నెల 27 న జరగనున్న శాసన మండలి ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులును శాసన మండలికి పంపాలని బిజెపి మండల అధ్యక్షులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పులి సరొత్తం రెడ్డి బీజేపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్నారని అన్నారు. శాసన మండలి లో ప్రజల గొంతుకవినిపించాలంటే వీరిని గెలిపించాలని కోరారు. ఉపాధ్యాయులు అనేక సంవత్సరాలుగా సమస్యల్లో ఉన్నారని గెలిపిస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వాన్ని బలపర్చి బిజెపి అభ్యర్థి ని గెలిపించాలని అన్నారు.

# డాక్టర్ చక్రి విద్యాలయంలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

## ఆటపాటలతో అలరించిన చిన్నారులు, వారి తల్లిదండ్రులు




**ఖమ్మం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** చక్రి పాఠశాలలో శుక్రవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నారులకు నల్లకోట్లు ధరింపజేసి పట్టాలు అందజేశారు. ఉన్నత చదువులు పూర్తిచేసిన విద్యార్థులకు అందజేసినట్లుగా నర్సరీ, ఎల్కేజీ చిన్నారులకు వారి ప్రతిభను తెలియజేస్తూ గ్రాడ్యుయేషన్ పట్టాలను స్వయంగా తమ పిల్లలకు తల్లిదండ్రులే అందజేయడం అందర్నీ ఆకర్షించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పోరేటర్ మందడపు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణిస్తూ తమ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. అనంతరం పిల్లలతో పాటు వారి తల్లిదండ్రులు డాన్స్ కార్యక్రమంలో పాల్గొని అందర్నీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో చక్రి స్కూల్ చైర్మన్ చారి, వైస్ చైర్మన్ చక్రధర్, ప్రిన్సిపల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష మృతభాష కాకూడదు అమృత భాష కావాలి

■ ఫిబ్రవరి 21 మాతృభాషా కథనం



**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 21:** ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21ను అంతర్జాతీయ మాతృభాష దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. బహుభాషా తనాన్ని, భాష సాంస్కృతిక భిన్నత్వాన్ని గుర్తించేందుకు, అవగాహన పొందేందుకు ఈరోజును జరుపుకుంటారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21 న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని 1999 నవంబరు 17న యునెస్కో ప్రకటించింది. 2000 సంవత్సరం నుంచి ప్రతి ఏటా మాతృభాషా దినోత్సవం ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటున్నాం. ప్రపంచంలో చిన్న, పెద్ద భాషలన్నిటినీ రక్షించుకోవాలని, భాషా సాంస్కృతిక వైవిధ్యాన్ని కాపాడుకోవడం ద్వారానే మనం జీవ వైవిధ్యాన్ని కాపాడుకోగలమని యునెస్కో చెబుతోంది. చారిత్రక నేపథ్యం ఈ రోజును ఎంచుకోవడానికి ప్రధాన కారణం బంగ్లాదేశ్. దేశ విభజన తర్వాత బంగ్లాదేశ్‌ను తూర్పు పాకిస్థాన్‌గా పిలిచేవారు. వారి మాతృభాష బెంగాలీ. కానీ, వారి భాషకు తగిన గుర్తింపు లేదు. అందుకే, తమ భాషకు గుర్తింపు ఇవ్వాలని అక్కడి ప్రజలు ఉద్యమించారు. ఆ ఉద్యమం 1952 నుంచి నాలుగేళ్లపాటు సాగింది. విద్యార్థులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులంతా దీనిలో పాల్గొన్నారు. ఉద్యమాన్ని అణచివేసేందుకు పాక్ ప్రభుత్వం.. మేధావుల్ని, అధ్యాపకులను జైళ్లలో వేసింది. ఫిబ్రవరి 21న పోలీసులతో కాల్పులు జరిపించింది. మాతృభాష కోసం మొదలుపెట్టిన ఆ ఉద్యమంలో నెత్తురు ఏరులైపారింది. మాతృభాష పరిరక్షణ కోసం నలుగురు యువ కులు అసువులు బాశారు. చివరికి దిగొచ్చిన పాక్ ప్రభుత్వం 1956లో బెంగాలీ, ఉర్దూ భాషలను అధికార భాషలు చేసింది. అయితే, 1953 నుంచే బంగ్లాదేశ్ ప్రజలు ఫిబ్రవరి 21ని మృతవీరుల దినోత్సవంగా జరుపుకొంటున్నారు. ఆ దేశ అభ్యర్థన మేరకు యునెస్కో ఆ రోజునే మాతృభాష దినోత్సవంగా జరిపేందుకు సిద్ధమైంది. ఈ ప్రతిపాదనకు భారత్, పాక్ సహా 28 దేశాలు మద్దతిచ్చాయి. ఆ సంఘటనను పురస్కరించుకుని యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించింది.

**మాతృ భాష మృతభాష కావద్దు**



మాతృభాషలో చదువు చెప్పడం సహజమైనది. ప్రాథమిక విద్య వరకు అయినా.. మాతృభాషలో పాఠాలు చెప్పాలి. యాస, భాషను కాపాడుకునేందుకు అందరూ కృషి చేయాలి. ప్రభుత్వ పరిపాలన కూడా మాతృభాషలోనే జరిగితే ప్రజాస్వామ్యానికి బలం చేకూరుతుంది. అభివృద్ధి చెందిన దేశాల్లో సైతం వాళ్ల భాషలోనే చదువు చెప్తారు. మన దగ్గర సర్కారీ ఆఫీసుల్లో మాతృభాషలోనే కార్యకలాపాలు జరగాల్సిన అవసరముంది. మాతృ భాషను మృతభాషగా కాకుండా అమృత భాషగా చూడాలి.

**అంతరించి పోతున్న మాతృభాష.**

ఒక తరంలో నూటికి 33 మంది మాతృభాషను నేర్చుకోనట్లయితే ఆ భాష తర్వాతి తరాల్లో చచ్చిపోతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 6000 భాషలు ఉంటే రానున్న కొద్ది సంవత్సరాలలో అందులో సగం అనగా 3000 లకు పైగా అంతరించ బోతున్నాయి,అని ఐక్యరాజ్య సమితి విస్తృత అధ్యయనం చేసి తేల్చింది. యూనిసెఫ్, యునెస్కో, ఇతర ప్రపంచ స్థాయి సంస్థలు మాతృభాషపై తమ పరిశోధనా ఫలితాలను తెలియజేసి, మాతృభాష పరిరక్షణ కోసం తీసుకోవాల్సిన చర్యలను గూర్చి అన్ని దేశాలను కోరినప్పటికీ పరభాషా మోజులో పడి మాతృభాషను చిన్న చూపు చూడడం తో అవి అంతరించే దుస్థితి దాపురించింది. మాతృ భాష అనేది ఆది మానవుల జన్యువుల్లో నే రూపుదిద్దుకుంటుంది. మనము తెలియని విషయాలన్నిటినీ కూడా మాతృభాషలోనే నేర్చుకుంటామని భాషాశాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**అభివృద్ధి చెందిన దేశాల్లో మాతృభాషకు ప్రాధాన్యం**

రష్యా, జపాన్, దక్షిణ కొరియా, జర్మనీ లాంటి దేశాలలో మాతృభాషలోనే ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు విద్యాభ్యాసం ఉన్నందువలన అక్కడ శాస్త్ర సాంకేతిక పరిశోధనలు అభివృద్ధి చెందాయి. ధనిక దేశాలు మాతృభాష ప్రాధాన్యతను గుర్తించి వారి విద్యా విధానాలు మార్చుకుంటున్నాయి. విలువైన విజ్ఞానము మాతృభాష ద్వారానే అందుతుంది.

**వ్యక్తికి గుర్తింపు వచ్చేది మాతృభాష వలననే**

ఒక వ్యక్తికి, సమాజానికి గుర్తింపు వచ్చేది మాతృ భాష మరియు సంస్కృతి వలననే. ఇవి రెండు లేనప్పుడు మనుషులు విలువలు కోల్పోతారు. వ్యక్తిత్వాన్ని కోల్పోతారు ప్రాచీన విజ్ఞానాన్ని శాశ్వతంగా దూరం చేసుకుంటారు. ప్రతి సంవత్సరము మాతృ భాషను వదిలి పరభాష చదువుతున్న విద్యార్థుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. తద్వారా కొద్ది సంవత్సరాల్లోనే మాతృ భాషలు అంతరించిపోయే ప్రమాదం పొంచి



ఉంది. ప్రైవేట్ పాఠశాలలో దాదాపు వంద శాతం ప్రాథమిక విద్యా బోధన కూడా ఇంగ్లీష్ లోనే జరుగుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అధికశాతం ఆంగ్ల మాధ్యమంలోనే బోధించ పడుతోంది.

**నూతన విద్యా విధానంలోమాతృభాషలకు పెద్దపీట**

ప్రాథమిక విద్యాస్థాయిలోనే మాతృభాష అస్తిత్వానికి భంగం వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారతీయ భాషలకు, మాతృభాషకు తాజా విద్యా విధానం ప్రాధాన్యం కల్పించింది. ప్రాథమిక విద్య వరకు మాతృభాషలోనే బోధించాలని నిబంధన విధించింది. కుదిరితే 8వ తరగతి వరకు, ఆపై తరగతులలో కూడా 'అమ్మభాష'లోనే చదువు నేర్పాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. బోధనలో ప్రాంతీయ భాషలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ ఏ ఇతర భాషను బలవంతంగా అమలు చేయడం కాని, ఇతర భాషలను వ్యతిరేకిచడం కాని ఉండదని ఈ విద్యావిధానం స్పష్టం చేస్తోంది. 'మాతృభాషలో విద్యాబోధన కారణంగానే జపాన్,దక్షిణ కొరియా లాంటి దేశాలు శాస్త్ర రంగంలో దూసుకుపోతున్నాయి. ప్రాథమిక చదువు సొంతభాషలో ఉంటేనే సామర్థ్యం, నైపుణ్యం వేగంగా వృద్ధి చెందుతాయని యునెస్కో, యునిసెఫ్, ఇతర అంతర్జాతీయ సంస్థల అధ్యయనాలు, పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. మనదేశంలో మాతృభాషలో విద్యాభ్యాసం చేయకపోవడం వల్లనే సైన్స్ పరిశోధనలలో వెనుకబడి ఉన్నాం. వివిధ దేశాల విద్యా విధానాల సమగ్ర అధ్యయనం తరువాతే ఇక్కడ కూడా ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే విద్యా బోధన ఉండాలని సూచించాం. పదవ తరగతి వరకు 'అమ్మభాష'లో చదివితే ఇంకా మంచిది. ఈ తరువాత ఆంగ్లం తదితర భాషలను సులువుగా నేర్చుకోగలుగుతారు'అని డాక్టర్ కస్తూరి రంగన్ అభిప్రాయపడ్డారు. పాఠశాల స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సంస్కృతాన్ని ఐచ్ఛిక అంశంగా బోధిస్తారు. మాధ్యమిక తరగతులలో విదేశీ భాషలను కూడా పరిచయం చేస్తారు. అన్ని రాష్ట్రాలు నూతన విద్యా విధానం ప్రకారం మాతృ భాషకు ప్రాధాన్యత ఇచ్చి, మాతృభాషాభివృద్ధి పునర్వైభవానికి దోహదం చేస్తాయని ఆశిద్దాం. రాబోయే కాలాల్లో మాతృభాష దినోత్సవాన్ని , పాఠశాలలో కళాశాలలో ఘనంగా జరుపుకునే విధంగా గుర్తింపు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

**రిపోర్టర్: డి ఎస్ వర్మారావు ...**

# జిల్లా పరిషత్ హైస్కూల్‌ను సందర్శించిన స్పెషల్ ఆఫీసర్ హైమావతి

**చేగుంట ఫిబ్రవరి 22 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని మక్కారాజపేట్ హై స్కూల్ మరియు అంగన్వాడి కేంద్రాలను పరిశీలించిన మండల స్పెషల్ అధికారి హైమావతి ఈ సందర్భంగా మాట్లాడుతూ హై స్కూల్లో మధ్యాహ్న భోజనం పరిశీలించడం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు మరియు అంగన్వాడి కేంద్రాల్లో చిన్నపిల్లలకు ప్రభుత్వం అందించే ఆహారం సరిగా అందిస్తున్నారు లేదో అడిగి తెలుసుకున్నాము చిన్నపిల్లలకు ఎదుగుదల కోసం ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను పిల్లలకు అందే విధంగా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి హైమావతి ఎంపీడీవో చిన్నారెడ్డి ఏపీవో శ్వేత సీనియర్ నాయకులు శ్రీశైలం పంచాయతీ కార్యదర్శి మాధవి ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు



# భోగ్ భండారో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 21:** శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ఇల్లందు పట్టణంలో ఈనెల 24వ తేదీన నిర్వహించ తలపెట్టిన సేవా లాల్ శోభాయాత్ర, భోగ్ భండారో కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా బంజారా పాల్గొని విజయవంతం చేయాలని గ్వార్ భాయ్ ఏక్ మత్రో కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ బంజారా అభ్యున్నతికి సేవా లాల్ మహారాజ్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఇల్లందు సింగరేణి గ్రౌండ్ లో జరిగే భోగ్ భండారో కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు బలరాం నాయక్, ట్రై కార్ చైర్మన్ బెల్యా నాయక్, తదితరులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో గ్వార్ భాయ్ ఏక్ మత్రో కమిటీ సభ్యులు భూక్యా నాగేశ్వరరావు, గంగా వత్ రాం సింగ్, భూక్యా బాబు లాల్, పృథ్వీ, మల్లి బాబు, భూక్యా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# స్థాయిని పెంచుకోవడానికి నిరంతరం అధ్యయనం చేయాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 21:** కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలు అధ్యాయనం, ఆచరణ ద్వారా నిరంతరం తమ రాజకీయ, సైద్ధాంతిక స్థాయి ని పెంచుకోవడానికి కృషి చేస్తూనే ఉండాలని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు అన్నారు. కమ్యూనిస్ట్ మ్యానిఫెస్టోను ప్రచురించిన వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గార్ల మంగపతిరావు భవనంలో శుక్రవారం రెడ్ బుక్స్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇటీవల సిపియం కేంద్ర కమిటీ ఆమోదించిన రాజకీయ సమీక్షా నివేదికను సామూహికంగా అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు,కార్మిక, కర్షక ,వర్గ పోరాటాలలో అటుపోట్లను అధికమించేందుకు అధ్యయనమే పరిష్కార మార్గం చూపుతుందని చెప్పారు.వామపక్ష పుస్తకాలు, వాటి రచయితలు,వామపక్ష ఉద్యమ ప్రస్తావనలు తదితర పుస్తకాలను,వార్త పత్రికలు అధ్యయనం చేసి సైద్ధాంతిక, రాజకీయ అవగాహన పెంచుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు,జీ.వీరభద్రం,కార్మికులు కోటయ్య,ప్రవీణ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి మృతిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలి

**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 21:** ఖమ్మం జిల్లా ఇల్లందు క్రాస్ రోడ్ లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థిని ఆత్మ హత్య పై పూర్తి స్థాయిలో దర్యాప్తు జరపాలని పి డి ఎస్ యు గార్ల మండల ప్రధాన కార్యదర్శి ఎం. మహేష్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. విద్యా నేటి తరానికి స్ఫూర్తి అని విద్యా ద్వారా జ్ఞానం కలుగుతుందని, ఉన్నత ఉద్యోగాలు లభించడంతో పాటు పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవచ్చునని ఉద్దేశంతో శ్రీ చైతన్య కార్పోరేట్ సంస్థల్లో అడ్మిషన్లు పొందుతున్న విద్యార్థులు నేడు బలిదానాలతో బయటికి వస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరేత్తే విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. విద్యార్థిని ఆత్మహత్య విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# వకుళామాత స్టేడియం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు

- ఘనంగా శిఖరప్రతిష్ఠకు సన్నాహాలు
- స్టేడియంలో అంగరంగ వైభవంగా జరగనున్న శ్రీవారి కల్యాణం
- మహాజాతరకు వేదిక కానున్న జమలాపురం








**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 21:** పాదే పరమానంద రూపం సర్వపాప నివారకమ్మమామి జమలాపురీశం - నామ పావనం శ్రీ వేంకటేశమ్.గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంత ప్రజలు ఎప్పుడె ప్పుడా అని ఎదురుచూస్తున్న శుభ తరుణం రానే వచ్చింది.ఈ ప్రాంతంలో శతాబ్దపు అద్భుత నిర్మాణంగా పేరొంద నున్న జమలాపురం శ్రీవారి కల్యాణ మండపం'వకుళా మాత స్టేడియం' ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబౌతోంది.భద్రాచల శ్రీ సీతారమ చంద్రస్వామి కల్యాణ మహోత్సవం అంటే ముందుగా వినిపించే పేరు కళ్యాణం జరిగే మిథిలా స్టేడియం.అలాగే ముందు రోజుల్లో తెలంగాణ తిరుపతి జమలాపురం శ్రీవారి కళ్యాణమంటే వకుళామాత స్టేడియం గుర్తొచ్చేలా నిర్మించాలని,స్వామివారికి దసరా శ్రీ దేవీ నవరాత్రుల్లో జరిగే కళ్యాణానికి,నవమికి వసంత నవరాత్రి ఉత్సవాల్లో జరిగే శ్రీరామనవమి కల్యాణాన్ని మహోత్సవం లా జరపాలని,భక్తులు సౌకర్యంగా చూసేందుకు నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా భారీ వ్యయంతో తుళ్ళూరి కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు సర్వాంగ సుందరంగా నిర్మించారు.దీనిని అత్యంత భక్తితో శ్రీవారి దేవస్థానమునకు బహుక రించనున్నారు.మార్చి 7 శుక్ర వారం ఉదయం 8:37ని" శిఖర ప్రతిష్ట. అనంతరంఉదయం11:07ని"లకు అంగరంగ వైభవంగా గ్రామస్తులు,భక్తుల సమక్షంలో వకుళామాత స్టేడియం (కళ్యాణ మండపం) ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 12:00 గం??లకు స్టేడియం లో మొట్ట మొదటగా శాంతికల్యాణం నిర్వహించ నున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ తెలిపారు.కమనీయం కడు రమణీయం,శ్రీ వేంకటేశ్వర కల్యాణం,ఎదలోని సిరి నేడు శ్రీదేవి కాగాపాలించు భువనమ్మే భూదేవిగా సిరుల అలివేణి కి,మరుల పూబోణికి,కట్టవయ్యస్వామీ దీక్షా కంకణం.అదియే పెండ్లికిఅంకురార్పణం అన్నట్లుగా ఆ రోజు జరగబోయే శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవారి కల్యాణం చూసేందుకు రెండు కన్నులు సరిపోవు. గతంలో శ్రీనివాసుని కళ్యాణమంటే నెలరోజుల ముందు నుండే ఆలయ ప్రాంగణంలోఏదో తెలియని హడావుడి ఉండేది.ఆలయగోడలకు సున్నాలు, తాటాకు పందిళ్లు,పచ్చని మామిడి తోరణాలు,కొబ్బరి ఆకులతో సెట్టింగులు చిన్నా పెద్దా తేడా లేకుండా భక్తి ప్రపత్తు లతో ఏ ఊర్లో లేని విధంగా శ్రీరామనవమి కి రెండు రోజుల ముందే జమలాపురం గ్రామస్తులకు పండుగ వచ్చేది.పల్లకిలో శ్రీవారి కొత్త దంపతులు సాయంత్రం గ్రామసేవకు ప్రతి ఇంటి ముందు ఆగి ఆశీర్వచనం ఇచ్చేవారు.అప్పట్లో దేవస్థానం సిబ్బంది కూడా అదే శ్రద్ధతో ఉత్సవాన్ని నిర్వహించే వారు.తరువాత తటాకులు పందిళ్లు లేకుండా ఓ మండపం లో ఇప్పటివరకు ఆచారం కొనసాగు తుంది.కానీ ఇప్పుడు కాలం మారింది. ఒక్కసారిగా 100 అడుగులు ముందుకు పడ్డాయి.మన జమలాపురం వెంకటేశ్వరు నికి కూడా అత్యంత సొగసలతో కూడిన అందమైన స్టేడియం తుళ్లూరు దంపతుల దాతృత్వంతో నిర్మిత మైంది.ఇంతటి గొప్ప కార్యానికి ప్రేరేపితమైన శ్రీమంతుడు తుళ్ళూరి కోటేశ్వరరావు నిర్మల కుమారి కుటుంబము,వారి జీవితాలు ధన్య మైనట్లే.వకుళామాత ముద్దుల కుమారుడు,ఆకాశరాజు అల్లుడైన శ్రీవారిని పెండ్లి కొడుకును చేసి,శ్రీదేవి, భూదేవిలను పెండ్లి కుమార్తెలుగా నిలిపి ముక్కోటి దేవతలు హాజరయ్యే కళ్యాణ క్రతువుని నిర్వహించేందుకు ఆకాశ మంత పందిరిని వేసి కల్యాణం నిర్వ హించి శ్రీవారికి అప్పగిస్తున్న తుళ్ళూరి దంపతులు,వారి కుటుంబం నిజంగా ధన్యులు.చేయాలంటే ఎన్నో ఉన్నా మన గ్రామానికి ఇంతటి శోభని తెచ్చి,రాష్ట్రం మొత్తం జమలాపురం వైపు చూసేలా కార్యక్రమాన్ని రూపొందించి,తద్వారా ఆలయానికి మరింత వైభవం,కీర్తి గడించాలని జమలాపురం శ్రీవారి ప్రభ దశ దిశలా వ్యాప్తి చెందించాలని జమలా పురం గ్రామం కోసం ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నారు.ఎవరికీ ఎటువంటి సహాయం కావాలని అడగ్గానే చేస్తున్నారు ఈ దంపతులు.మమతల పంచె గ్రామం, ప్రేమలు పంచే గ్రామం,అభిమానాలను పంచే గ్రామం,ఆప్యాయతలు,అనురాగా లకు అలవాలమైన గ్రామానికి ఏదైనా చేయాలన్న తపన వారిని చూస్తే స్పష్టంగా కనిపిస్తుంది.గ్రామానికి అడగ్గానే ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉంటారు.సంపా దించు కోవడం కోసం ఊరు వదిలి వెళ్లి బాగా డబ్బు సంపాదించి కనీసం గ్రామం వైపు చూడకుండా కనుమరుగైన వాళ్ళను చూస్తున్నాం.కొంతైనా గ్రామానికి,గ్రామస్తు లకు సాయం చేయాలన్న మనసు, మానవత్వంతో ఊరి కోసం ఆరాటపడు తున్న తుళ్ళూరి కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతుల గొప్పతనం.వారి కుటుంబానికి ఆలయసిబ్బంది,గ్రామస్తు లు,భక్తులు ధన్యవాదాలు,కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామానికి ఎంత అభివృద్ధి జరిగినా,గ్రామస్తులకు ఎంత మేలు జరిగినా,గ్రామానికి ఎంత పేరొచ్చినా అది తుళ్ళూరి దంపతుల పుణ్యమేనని చెప్పొచ్చు.దీనికి కృతజ్ఞతగా గ్రామస్తు లందరూ ఈ కార్యక్రమానికి పూర్తి మద్దతుతో పాటు చేతనైనంత,చేయగల్గి నంత సేవచేసి గ్రామస్తులుగా విలువని పెంచుకుందాం.అందుకే గ్రామంలో ప్రతి ఇంటి తలుపు తట్టి,ప్రతి గడపను పలక రించి తమ బందుగణంతో పాటు సకుటుంబ,సపరివార సమేతంగా గ్రామస్తులను ఈ కార్య క్రమానికి తుళ్ళూరి దంపతులు ఆహ్వానించ బోతున్నారు.ఇప్పటి వరకు ఈ శతాబ్దం కాలంలో జమలాపురం గ్రామానికి ఇదే పెద్ద పండుగ కాబోతోంది.ఇది జమలా పురం గ్రామ బాధ్యతగా,వెంకటేశ్వర స్వామి కళ్యాణాన్నిగ్రామ పండుగగా,జనజాతరగా వెంకటేశ్వరుని సన్నిధిలో మహా జాతరను ఆహ్వానిద్దాం.

# చేతి రాత బాగున్న విద్యార్థులే చదువులో రాణిస్తారు

- అందమైన చేతిరాతకు అందరి మన్ననలు
- సత్తుపల్లి ఎమ్‌విఐ శ్రీనివాసరావు
- కాలిగ్రాఫర్ రమేష్‌కు అభినందన



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 21 :** అందమైన చేతిరాతకు అందరి మన్ననలు లభిస్తాయని,మంచిగా లేని చేతిరాత మంచి చదువును ఇవ్వలేదని సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో చేతిరాత మెరుగుదలకు శిక్షణ ఇస్తున్న విస్సంపల్లి రమేష్ ఆధ్వర్యంలో విశ్వశాంతి విద్యాలయం లో గత 12 రోజులుగా చేతిరాత మెరుగుదలకు విద్యార్థులకు మెలుకువలు నేర్పుతున్నారు. శుక్రవారం విశ్వశాంతి లో జరిగిన ముగింపు కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చేతిరాత నిపుణులు రమేష్ ను జ్ఞాపిక, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతిరాతను మెరుగుపరుచు కోవడం ద్వారా పరీక్షల్లో మార్కులు పెరుగుతాయన్నారు. జ్ఞాపక శక్తి, ఏకాగ్రత, మానసిక ప్రశాంతత పెరుగుతుందన్నారు. ఒత్తిడి తగ్గుతుందన్నారు. చేతిరాత నిపుణులు రమేష్ మాట్లాడుతూ అక్షరాలు అందంగా రాయగలిగితే అందరి మన్ననలు పొందవచ్చని సూచించారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులు అధిక మార్కులు పొందవచ్చన్నారు . చేతిరాత మెరుగుదలకు మెలకువలు వివరించారు. కొన్ని ముఖ్యమైన అక్షరాలు ప్రాక్టీస్ చేస్తే మిగిలినవి సులభతరం అవుతాయని సూచించారు. కార్యక్రమంలో విశ్వశాంతి యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ బ్లూమ్







**పాల్వంచ ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీ లో గల శ్రీ చైతన్య స్కూల్లో శుక్రవారం ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొని వారి వారి పిల్లల చేత సన్మానింపబడి వారిచ్చిన బహుమతులను స్వీకరించారు. కుటుంబ విలువలు తెలియజేసేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు గాను తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు గురువులు పెద్దల విలువలో తెలుసుకుని వారిని గౌరవించాలన్నారు. సమాజంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీన్ మధు, సి ఇన్చార్జ్ నాగబాబు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినందుకు గాను పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం జయప్రకాష్, హై స్కూల్ కోఆర్డినేటర్ వెంకట్, పాఠశాల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతంగా చేసిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# టేకులపల్లి మండలంలో గాలి వాన బీభత్సం

### నేలకొరిగిన వందల ఎకరాల మొక్కజొన్న పంట



**టేకులపల్లి ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి :** ఎలాంటి సడి చప్పుడు లేకుండా గాలి వాన శుక్రవారం బీభత్సాన్ని సృష్టించింది. అకాలంగా వచ్చి పడిన బీభత్సానికి రైతన్నలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వందల ఎకరాల్లో ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట నేల వాలింది. దాంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండలంలోని బేతంపూడి పంచాయతీ, కుంటల పంచాయితీ, టేకులపల్లి పంచాయితీ, సులానగర్, ముత్యాలపాడు పంచాయతీలతో సహా అనేక గ్రామాల్లో మొక్కజొన్న పంట తీవ్రంగా నష్టపోయింది. అనుకోకుండా వచ్చిన వాన గాలి దుమారానికి పంట నష్టమే కాకుండా గ్రామాల్లో అనేక చోట్ల చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే విద్యుత్ శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టి విద్యుత్ సరఫరాను అందించగలిగారు. మొక్కజొన్న పంటతో పాటు మిర్చి పంటకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. కోసి కల్లాల్లో ఆరబెట్టిన మిర్చి తడిసి పోయింది. దాంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని మొక్కజొన్న, మిర్చి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని రైతులు ఏక గొంతుకతో ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు.

# ప్రజలను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్

### ■ ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు



**భద్రాచలం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** జీఎస్టీ పేరుతో ప్రజలపై పన్నులు వేసి వారి సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచి పెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్ ఉందని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సరళీకరణ,ప్రపంచీకరణ, ప్రైవేటీకరణకు ఊతమిచ్చే పద్ధతులో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు కారణంగా పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా పేదరికం నిరుద్యోగం అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. ఈ బడ్జెట్ కొద్దిమంది ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి మినహా మిగతా భారత దేశంలో జనాభా మొత్తానికి వ్యతిరేకమైన బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్లో కార్మిక సమస్యలు ఊసే ఎత్తలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం గురించి చర్చించలేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టంకు నిధులు కోత విధించడం ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం పడుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగినప్పుడే పారిశ్రామిక రంగాలు అభివృద్ధి అవుతాయని అలాకాకుండా కేవలం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తే ఉత్పత్తి అభివృద్ధి కాదని అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు పి సంతోష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ తదితరులు పాల్గొన్నారు..

# సరోత్తం రెడ్డి గెలుపు కోరుతూ పాల్వంచలో విస్తృత ప్రచారం

### ■ ప్రచారంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు








**పాల్వంచ ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి గెలుపు కోరుతూ శుక్రవారం బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పాల్వంచ లోని వివిధ స్కూల్ లల్లో ఉన్న ఉపాధ్యాయుల వద్దకు వెళ్లి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెల్పించవల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతు ఉపాధ్యాయుల విషయం లో బీజేపీ పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. బీజేపీ పార్టీ అభ్యర్థి గెలిస్తే శాసన మండలి లో ఉపాధ్యాయుల 01-07-2023 నుండి అమలు కావాల్సిన పి ఆర్ సి వర్తింపు కోసం కానీ, డిస్క్ డిఎస్సి ఉపాధ్యాయులకు ఓపిఎస్ విడుదలకోసం, ఏకీకృత సర్వీస్ రూల్స్ కోసం, ఇతరత్ర పదోన్నతుల కోసం పోరాటం చెయ్యాలంటే కచ్చితంగా బీజేపీ ఎంఎల్సి అభ్యర్థి గెలవాలన్నారు. రూ 398 వేతనం తో పనిచేసిన స్పెషల్ టీచర్ల ను నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు కావాలన్న, గిరిజన, సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నూతన పోస్టు మంజూరు కావాలన్న స్కూల్స్ లో అన్ని సమస్యలు పరిస్కారం కావాలన్నా మహిళ ఉపాధ్యాయులకు చైల్డ్ కేర్ సెలవులు కావాలన్న ఇచ్చిన మాట నిలబెట్టుకునే బీజేపీ పార్టీ అభ్యర్థి గెలవాలని అన్నారు. సమాజం లోని ప్రజలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందటానికి కారణం ఉపాధ్యాయులు అని, అలాంటి ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం కానీ ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం కానీ న్యాయం చెయ్యలేదన్నారు. ఉపాధ్యాయ ఎంఎల్సి ఎన్నికల్లో బీజేపీ తరుపున పోటీ చేస్తున్న పులి సరోత్తం రెడ్డిని గెలిస్తే, రాష్ట్ర ప్రభుత్వం పై పోరాటం చేసి ఈ రాష్ట్రం లో ఉన్న ఎంపీ, ఎమ్మెల్యే, కేంద్ర మంత్రుల సహకారం తో నరేంద్ర మోడీ నాయకత్వం లో ఏ పని అయిన సహకారం చేయగలరని అన్నారు. ఉపాధ్యాయుల సకల సమస్యల కు పరిస్కారం బీజేపీ ఎంఎల్సి అభ్యర్థి గెలవడమే అనన్నారు. ఈ కార్యక్రమం లో పాల్వంచ పట్టణ మాజీ అధ్యక్షులు గంధం ప్రసాద్ గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, భట్టు నరేష్, పువ్వల వినయ్, దొడ్డ రాంబాబు, భట్టు అశోక్, పాపావత్ నరేందర్, రామకృష్ణ లు పాల్గొన్నారు.

# జంతువుల రక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నాం

### ■ ఫారెస్ట్ డివిజనల్ అధికారి మంజుల



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 21:** రాబోయే వేసవికాలంలో జంతువుల రక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నామని ఫారెస్ట్ డివిజనల్ అధికారి మంజుల తెలిపారు. ఏన్కూర్ లో ఏర్పాటు చేసిన వెదురు డిపో వద్ద శుక్రవారం వేలంపాట నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వెదురు కర్రలు పాటల ద్వారా పాడేందుకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి రైతులు వచ్చి వెదురు కర్రలు వేలం పాటలు పాల్గొంటున్నట్లు తెలిపారు. వెదురు కర్రలను నరికేందుకు పక్క రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకువచ్చి వారికి అన్ని సదుపాయాలు కల్పించి కర్రలను నరికించి సైజుల వారీగా వెదురు డిపోకు తరలిస్తామని తెలిపారు. రైతులు పాటలు ద్వారా పాడుకొని వ్యవసాయ పనుల నిమిత్తం వాడుకుంటారని తెలిపారు. అదేవిధంగా పరంజీలు, హోర్డింగ్ లు, బుట్టలు, తట్టలకు రైతులు వాడుకుంటారని అన్నారు. జంతువుల రక్షణకు ప్రత్యేకంగా నీళ్లు నిల్వలు చేస్తున్నామన్నారు. అడవి జంతువులపై వేటకు వెళ్లే వారిపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో గుట్టలపై నిప్పులు చెలరేగకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నామన్నారు. ఈ సంవత్సర కాలంలో ఇప్పటివరకు గుట్టల్లో ఎక్కడ మంటలు చెలరేగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఉమా, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ సైదులు పాల్గొన్నారు.

# ప్రతి ఆటో డ్రైవర్ బ్యాడ్జి నెంబర్ కలిగి ఉండాలి

## బ్యాడ్జి నెంబర్ స్టిక్కర్లను అందజేసిన టౌన్ సీఐ, ట్రాఫిక్ ఎస్ఐ









**భద్రాచలం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం స్థానిక క్రికెట్ గ్రౌండ్లో ఆటో డ్రైవర్లకు టౌన్ సీఐ ట్రాఫిక్ ఎస్సై మధు ప్రసాద్ చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు బ్యాడ్జి నెంబర్లుతో కూడిన నా స్టిక్కర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం భద్రాచలం లో ఉన్న అన్ని ఆటో అడ్డాలకు సంబంధించిన డ్రైవర్లకు సీరియల్ నెంబర్లతో కూడిన బ్యాడ్జి స్టిక్కర్లు అందజేశారు. ఈ ఈ స్టికర్లు ఆటో ముందు బాగాన వెనక భాగాన సీటు వెనక భాగాన ప్రయాణికులకు కనిపించేలాగా అంటించుకోవాలని కోరారు. ఏదైనా క్రైమ్ జరిగినప్పుడు ఈ సీరియల్ నెంబర్లతో క్రైమ్ చేసిన వ్యక్తిని తొందరగా గుర్తించడం జరుగుతుందని, గతంలో ఎక్కడైనా క్రైమ్ జరిగితే అందరిని తీసుకొచ్చి విచారించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఈ సీరియల్ నెంబర్ ఆధారంగా ఎక్కడ క్రైమ్ జరిగితే ఆ ఏరియా అడ్డా మనిషిని తీసుకువచ్చి ఎంక్వయిరీ చేయడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడపద్దని డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే కేసులు పెడతామని, ప్రయాణికుల పట్ల మర్యాదగా మసులుకోవాలని తెలిపారు. ఈ మధ్యకాలంలో ఆటోలో బ్యాగులు మర్చిపోయిన వారిని గుర్తించి వారికి తిరిగి బ్యాగులు ఇచ్చిన ఆటో డ్రైవర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల ప్రెసిడెంట్లు, సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులపై సమస్యలపై చట్టసభలో పోరాటం చేస్తా

**జన్నారం, నవభూమి :-** ఎమ్మెల్సీగా తనను గెలిపిస్తే చట్టసభలో ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేస్తానని ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ నియోజకవర్గం నుండి టీఎస్సీసీపీఎస్ఇయు అభ్యర్థి తిరుమరెడ్డి ఇన్నారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం

# ఏజిహెచ్ఎస్ ఆశ్రమ పాఠశాలలను సందర్శించిన

## ■ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్





**భద్రాచలం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు దుమ్మగూడెం మండలం లోని రామచంద్రునిపేట, రేగుబల్లి-2, ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్, వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు మరియు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకొని వర్క్ బుక్ సంబంధించిన సారాంశాలు చాలావరకు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల చేత పుస్తకములోని కృత్యాలను తెలియజేసి బోర్డుపై రాయించి పిల్లల చేత చెప్పించాలని అన్నారు. వేదిక్ మ్యాథ్స్ తరగతిని పరిశీలించారు. గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మాథ్స్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని పిల్లలు క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికిపోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. రామచంద్రుని పేట ఏజిహెచ్ఎస్ పాఠశాలలో ఏడవ తరగతి పిల్లలతో వేదిక మ్యాథ్స్ సంబంధించిన సారాంశాలను పిల్లల చేత చేయించి, తరగతి గదిలో పిల్లలతో కూర్చొని వేదిక్ మ్యాథ్స్ సబ్జెక్ట్ ను బోధిస్తున్న తీరును ఆయన పరిశీలించి పిల్లల చేత దానికి సంబంధించిన సారాంశాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఫిజిక్స్ ల్యాబ్ బయో సైన్స్ ల్యాబ్ పరిశీలించి అవసరమైన సామాగ్రి పంపిణీ చేస్తామని అన్నారు. రేగుబల్లి-2 ఏ జి హెచ్ ఎస్ పాఠశాలకు త్రీఫేస్ కరెంటు మరియు సెప్టిక్ ట్యాంక్ నిర్మాణం ఏమైనా మైనర్ రిపేర్ లో ఉంటే తప్పకుండా చేయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట పాఠశాల హెచ్ఎం బట్టు రాములు, రేగుబల్లి-2 పాఠశాల హెచ్ఎం భారతమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వకుళామాత స్టేడియం ఆహ్వాన

## పత్రికలు గోడ పత్రికలు ఆవిష్కరించిన తుళ్లూరు దంపతులు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 21:** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో స్వామివారి కళ్యాణముల కొరకు తుళ్లూరు కోటేశ్వరరావు-నిర్మల కుమారి దంపతులు తమసొంత నిధులతో స్వామివారి సన్నిధి లో నిర్మించిన వకుళమాతస్టేడియంమార్చి ఏడో తారీఖున జరగనున్న ప్రారంభోత్సవ మునకు సంబంధించిన వాల్ పోస్టర్లు,కర పత్రములు,ఆహ్వాన పత్రికలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ధర్మకర్త ఉప్పల శ్రీరామ చంద్రమూర్తి ఆధ్వర్యంలో కోటేశ్వరరావు దంపతులు శుక్రవారం విడుదల చేసి ఆహ్వాన పత్రికలు భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఇలవేల్పు అయిన జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిపై అత్యంత భక్తి ప్రవర్తలతో స్వామి వారి కళ్యాణోత్సవం చూసేందుకు అత్యంత సౌకర్యవంతంగా శ్రీ వకుళామాత స్టేడియం నిర్మించినట్లు తెలిపారు. మార్చి 7వ తేదీ శుక్రవారంస్టేడియంలో శిఖర ప్రతిష్ట,స్వామివారి శాంతి కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చిన భక్తులందరికీ మహాఅన్నదానం కార్య క్రమం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తులను ప్రారంభోత్సవమునకు మనసారా ఆహ్వానిస్తున్నామని వేలాదిగా ఈ కార్యక్రమంలో పాల్గొని వెంకటేశ్వరస్వామి వారి అనుగ్రహంనకు పాత్రులు కావాలని కోరారు. ప్రధాన అర్చకులు శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ కోటేశ్వర రావు దంపతులు స్వామివారిపై ఉన్న భక్తి భావాలతో శ్రీవకుళా మాత స్టేడియం (శ్రీవారి కల్యాణ మండపం)నిర్మించి ఆలయమునకు అంద జేయనున్నారని తెలిపారు. ఏడో తేదీ శుక్ర వారం ఉదయం శిఖరప్రతిష్ట,ప్రారంభోత్స వం,శాంతి కళ్యాణంలను తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు జూనూతుల త్రివేది శర్మ బ్రహ్మత్వములో వేద మంత్రములు,మంగళ వాయిద్యము ల నడుమ అత్యంత వైభవంగా నిర్వ హించబడతాయనితెలిపారు. భక్తులు వేలాదిగా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి అనుగ్రహం పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరరావు దంపతులు, ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.





# 14 టైర్ లారీ యూనియన్ అధ్యక్షుడికి సన్మానం

### రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి







**మణుగూరు ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనముగా ఎన్నికైన 14 టైర్ లారీ యూనియన్ అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులను అశోక్ నగర్ లో కల రెడ్డి సంగం ఆఫీస్ నందు ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ, ఈ విజయానికి కృషి చేసిన మండల అధ్యక్షుడు పిరానకి నవీన్,పాలమూరి రాజు,జీవరత్నం, సుబ్బారెడ్డి,తుపూడి శ్రీనుని సన్మానించి ప్రశంసించారు ,ఈ కార్యక్రమం లో ఆలేటి అశోక్ రెడ్డి, గాయం అవినాష్ రెడ్డి, గణేష్ రెడ్డి,సాని కొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి,సామ శ్రీనివాస రెడ్డి (రైస్ మిల్),పీవీ రెడ్డి ఆర్టీసీ శంకర్ రెడ్డి, శ్యామల అశోక్ రెడ్డి,మౌనిక వెంకట్ రెడ్డి, గ్యాస్ కొండారెడ్డి, ఆదిరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, బంక్ శ్రీనివాస రెడ్డి, బివిఎన్ఎల్ రామిరెడ్డి, రాఘవ రెడ్డి, బద్దం శ్రీనివాస రెడ్డి, సురేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# మాతృభాష మంచి నడవడికను నేర్పుతుంది

### ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత

**అశ్వారావుపేట రూరల్ ఫిబ్రవరి 21 నవభూమి:**-నీతి నిజాయితీ మంచి నడవడిక నేర్పేది మాతృభాష, అమ్మ భాష లేనిదే మానవజాతికి వికాసం లేదు అని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. అశ్వారావుపేట సముదాయంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, అంతర పాఠశాలల్లో మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉన్నత పాఠశాలలో ఈ వేడుకలకు అతిథిగా హాజరైన హరిత మాట్లాడుతూ మాతృభాషలో ప్రావీణ్యత లేని వారు సముపార్జన చేయలేరని, మాతృభాష నేర్చుకుంటే అన్యభాషలను తేలికగా నేర్చుకోవచ్చునని అన్నారు.నిజమైన భావ ప్రేరేపణ,ప్రగతి, మాతృభాష వల్లనే వస్తుందని, కన్నతల్లిని ,తల్లి భాషను ఎన్నటికీ మరవరాదని తెలిపారు. మాతృభాషలను పరిరక్షించుకోవడానికి 1999లో 30 యునెస్కో మహాసభ ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. భాషోపాధ్యాయులు పుల్లయ్య మాతృభాషా ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచనపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్.పి ప్రభాకరాచార్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాలుష్య రహిత భారత్ కోసం

# కీలక ఖనిజాల ఉత్పత్తి అత్యవసరం

- కీలక ఖనిజాలలో భారత్ స్వయం సమృద్ధి సాధనకు కృషిచేద్దాం
- కీలక ఖనిజాల ఉత్పత్తి కోసం సింగరేణి శ్రీకారం
- జాతీయస్థాయి కీలక ఖనిజాల సదస్సులో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్







**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** బ్యాటరీ వాహనాలు, సోలార్ విద్యుత్తు వినియోగం క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో లిథియం, కోబాల్ట్, నికెల్ వంటి కీలకఖనిజాలకు అనూహ్య డిమాండ్ ఏర్పడుతోందని, ఈ విషయంలో భారత్ స్వయంసమృద్ధి సాధించడానికి ప్రభుత్వరంగ సంస్థలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ లో శుక్రవారం కీలక ఖనిజాలపై క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2070 నాటికి భారత్ ను కర్బన ఉద్గార రహిత నెట్ జీరో దేశంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది నెరవేరాలంటే దేశీయ ఖనిజ పరిశ్రమల వారు క్రిటికల్ మినరల్స్ (కీలక ఖనిజాలు) ఉత్పత్తి పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కీలక ఖనిజాల పై పరిశోధన, అన్వేషణ, ఉత్పత్తి వంటి విషయాలలో ప్రభుత్వ సంస్థల మధ్య సమన్వయం, సహకారం ఎంతో అవసరం అన్నారు. ఎలక్ట్రానిక్స్ రంగం, సాంప్రదాయేతర ఇంధన వనరుల రంగం, విద్యుత్ వాహనాలు, రక్షణ రంగాల్లో కీలక ఖనిజాల వినియోగం ఎంతో ఎక్కువగా ఉందని, ప్రస్తుతం ఈ ఖనిజాలను విదేశాలనుంచే ఎక్కువ శాతం దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వారు 30 రకాల కీలక ఖనిజాల జాబితాని విడుదల చేశారని, వీటిని దేశీయంగా ఉత్పత్తి చేయడం కోసం, తద్వారా స్వయం సమృద్ధి సాధనకు పరిశ్రమలు కృషి చేయాలని పిలుపునిచ్చారని గుర్తుచేశారు. కనుక పెద్ద ఎత్తున పెరుగుతున్న డిమాండ్ కు తగ్గట్టుగా కీలక ఖనిజాలను దేశీయంగా ఉత్పత్తి చేయటం ఎంతో అవసరమని,ఈ సవాలను ఒక అవకాశంగా దేశీయ పరిశ్రమలు తీసుకోవలసి ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి సంస్థ కూడా కీలక ఖనిజ పరిశ్రమ రంగంలోనికి అడుగుపెట్టడానికి సంసిద్ధమయిందని పేర్కొన్నారు. సింగరేణి ఇప్పటికే ఈ విషయంలో ముందడుగు వేసి, జనవరి మొదటి వారంలో ఐఐటి హైదరాబాద్ వారితో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి విడుదలయ్యే ఫ్లై యాష్, క్లే మరియు ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్ బర్డెన్ నుండి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను వెలికి తీసే అంశంపై పరిశోధనలు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు.. ఇకముందు సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకానికే పరిమితం కాకుండా కీలక ఖనిజాల అన్వేషణ మరియు ఉత్పత్తి రంగాల్లో కూడా అడుగు పెట్టనుందని తెలియజేశారు. సంస్థ తన వ్యాపార విస్తరణ కార్యక్రమంలో భాగంగా ఈ చర్యలు చేపడుతున్నప్పటికీ కీలక ఖనిజాల విషయంలో దేశీయ స్వయంసమృద్ధికి ఇది ఉడతాభక్తిని దోహదపడుతుందని భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బి.ఎస్.మూర్తి, సింగరేణి ఈడీ కోల్ మూమెంట్, జీ.ఎం కో-ఆర్డినేషన్ ఎస్. డి.ఎం.సుభాని, క్రిటికల్ మినరల్స్ అసోసియేషన్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ చైతన్యమొయి గంగూలీ, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ హామిల్టన్, సింగరేణి జీ.ఎం లు మనోహర్, నారాయణరావు, మిథానీ, న్యూక్లియర్ ఫ్యూయల్ కార్పోరేషన్, వేదంతా తదితర కంపెనీల అధికారులు, ఐ.ఐ.టి సంస్థల ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలలో

# ఘనంగా అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం




**భద్రాచలం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టలైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ మాతృ భాషను కన్నతల్లి వలె గౌరవించాలని కోరారు. ప్రపంచంలో రోజురోజుకీ ఎన్నో భాషలు కనుమరుగవుతున్న నేపథ్యంలో మన మాతృ భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అన్ని భాషలలో కెల్లా తెలుగు భాషకు ప్రత్యేకత గుర్తింపు ఉన్నదని మన భాషలో సంస్కృతి సంప్రదాయాలు కనిపిస్తాయని అన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం ఎంతోమంది పండితులు విద్యావంతులు మేధావులు అనేక రకాలుగా కృషి చేసిన ఫలితంగానే ప్రపంచంలో భాషలలో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం దక్కిందని స్పష్టం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జీవించిన కాలంలో తెలుగు భాష కవులను కళాకారులను అనేక సందర్భాలలో గుర్తించి సన్మానించి గౌరవించే వారిని అన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను తెలిసే విధంగా గతంలో లిటిల్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అనేక కవి సమ్మేళనాలు నిర్వహించి మాతృభాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా కృషి చేశామని స్పష్టం చేశారు. అనంతరం తెలుగు భాష పండితులు తులసీదాస్ వేణు బాలాజీ శ్రీను తదితరులు మాట్లాడుతూ మాతృభాష పరిరక్షణ కోసం లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు చేసిన కృషి అభినందనీయమని అన్నారు అనంతరం మాతృభాషా దినోత్సవ వేడుకలను విజయవంతం గా నిర్వహించినందుకు విద్యా సంస్థల కో డైరెక్టర్ మాగంటి సాయి సూర్యను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లితండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు

## ఉచిత మెడికల్ క్యాంప్ ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట టౌన్ ఫిబ్రవరి 21 నవభూమి:**-అశ్వారావుపేట నియోజక వర్గకేంద్రం గుర్రాలచెరువు రోడ్డులో గల జీవనశ్రీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో గుండె లివర్ సంబంధిత వ్యాధిగ్రస్తులకు ఆసుపత్రి యాజమాన్యం చే ఉచితంగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. అనంతరం అదే ఆసుపత్రిలో అశ్వారావుపేట మాజీ ఉపసర్పంచ్ రేమళ్ల కేధర్నాధ్ నాన్న అనారోగ్యంతో ట్రీట్మెంట్ పొందుతుండగా పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్, మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, మాజీ ఉప సర్పంచ్ కేదార్నాథ్, పార్టీ యూత్ నాయకులు కార్యకర్తలు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..





## నిజాయితీ గల అధికారికి అంటించిన అవినీతి మరక

### ఆశ్వాపురం మండల ఏవో సాయి శాంతన్‌పై ఏసీబీ దాడి దురదృష్టకరం

### రైతు సంఘం నాయకులు మండేపూడి సాంబశివరావు



**అశ్వాపురం ఫిబ్రవరి 21 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలంగాణ రైతు సంఘం అశ్వాపురం మండల కమిటీ తీవ్రంగా ఖండించింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారిగా రైతు పక్షపాతిగా 24 గంటలు పాటు రైతులకు సేవలు అందించే ఏవో పై కొందరు కావాలని కుట్ర పూరితంగా ఎసిబి దాడి జరిగిందని మండల ప్రజలు ఓ మంచి అదికారిని అభాసుపాలు చేయడం చాలా బాధాకరం అని తెలంగాణ రైతు సంఘం ఆశ్వాపురం మండల కమిటీ తీవ్రంగా ఖండించడం జరిగింది.అసలు ఏం జరిగింది అనే దానిపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు బయటకు తీసి ప్రజల ముందుంచాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మండేపుడి సాంబశివరావు,బద్దం శంబిరెడ్డి,పగడాల అశోక్ రెడ్డి, తూము వెంకన్న, సర్గం రాఘవులు, పిసికేసి సూధకర్ రెడ్డి, సింగం సత్యానారాయణ, గొడుగు వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు..

# కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ఏర్పాట్లు

■ పరిశీలించిన జీఎం కవితా నాయుడు






**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రకాశం స్టేడియం లో శని, ఆదివారాల్లో (22 23 వ తేదీల్లో) జరిగే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీల ఏర్పాట్లను శుక్రవారమున జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ పిఎం కవితా నాయుడు పరిశీలించారు. ఈ సంధర్భముగా ఆమె మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ ( మహిళా, పురుషుల) పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహిస్తుందని, ఈ పోటీలకు కోల్ ఇండియా పరిధిలోని లోని మొత్తం 10 బొగ్గు సంస్థల జట్ల లో సిఐఎల్ మినహా 9 బొగ్గు సంస్థల జట్ల అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్‌సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ జట్ల నుండి 284 క్రీడాకారులు (మహిళలు: 107 మరియు పురుషులు: 177) మంది 38 విభాగాల ( మహిళా, పురుషుల) పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 22.02.2025 న జరిగే ప్రారంభ వేడుకలకు ముఖ్య అతిధి సంస్థ డైరక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు మరియు 23.02.2025 న జరిగే ముగింపు వేడుకలకు ముఖ్య అతిధి గా సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ పాల్గొంటారని తెలిపారు. విజేతలకు సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ చేతులమీదుగా ట్రోఫీల ప్రధానం జరుగుతుంది అని తెలిపారు.

# బహుజనులు రాజ్యాధికారం సాధించాలి

■ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పూల రవీందర్‌ను గెలిపించాలి

■ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తం పటేల్

**కొత్తగూడెం /పాల్వంచ, ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో బహుజనులు రాజ్యాధికారం సాధించేందుకు కృషి చేయాలని మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అపెక్స్ కన్వీనర్ సర్దార్ పురుషోత్తం పటేల్ అన్నారు. గురువారం పాల్వంచ పట్టణంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ అధ్యక్షతన పాల్వంచ పట్టణ, మండల మున్నూరు కాపు సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరు కాపుల ప్రాధాన్యతను తగ్గించేందుకు కుట్ర జరుగుతుందని అన్నారు. బహుజనుల రాజ్యాధికారమే మున్నూరు కాపుల లక్ష్యమని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. త్వరలో జరగనున్న టీచర్స్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బహుజనులందరూ పూల రవీందర్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణలో రాజ్యాధికారమే లక్ష్యంగా బడుగు బలహీనవర్గాల ప్రజలందరూ ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బహుజనులందరూ నిరంతరం పోరాటం చేశారని అన్నారు. రాజ్యాధికార ప్రయత్నంలో రెండో వర్గంగా ఉన్న మున్నూరు కాపులను బలహీనపరిచేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నాయన్నారు. తరువాత కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ 2014 లో కెసిఆర్ సమగ్ర సర్వేలో తెలంగాణలో మున్నూరు కాపులు 28 లక్షల మంది ఉండగా రేవంత్ రెడ్డి నేడు చేపట్టిన కులగణనలో కేవలం 13 లక్షల మందిని మాత్రమే చూపెట్టి మున్నూరు కాపులను అణిచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



తెలంగాణలో కులగణన మళ్లీ చేసి మాయమైపోయిన 15 లక్షల మంది మున్నూరు కాపులు ఎక్కడ ఉన్నారో తేల్చాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 62 శాతం కు పైగా ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాలు అందరూ ఏకతాటి పైకి వచ్చి ఇకనుండి జరగబోయే ప్రతి ఎన్నికలలో బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకే ఓట్లు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత హిందూ బిసి మహాసభ జాతీయ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు పర్వతపు సతీష్ కుమార్, తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి బాపట్ల మురళి, చింతా నాగరాజు, తోట మల్లేశ్వర రావు, బాలినేని నాగేశ్వరరావు, పత్తిపాటి శ్రీనివాసరావు, సమ్మెట అప్పారావు, పూసల కొండలరావు, మేడిశెట్టి సాంబశివరావు, పూజాల ప్రసాద్, ఎలికే నాగేశ్వరరావు, అడపా శ్రీనివాసరావు, ధర్మపురి రాము, నాగరాజు, లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అలుగుబెల్లిని గెలిపించాలి

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 21 :** ఉపాధ్యా యుల సమస్యల పరిష్కా రానికిఉపాధ్యాయశాసనమండలి నియోజకవర్గ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని టిపిటి ఎఫ్,టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ముత్త య్య,జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు.వరంగల్-ఖమ్మం- నల్లగొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం మండలంలో క్యాంపై నిర్వహించి ఉపాధ్యాయులను కలసి ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారంలో,గురుకుల, కేజీబీవీ,జూనియర్ కాలేజీల,జిల్లా పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయు ల సమస్యల పరిష్కారం కోసం చేసిన కృషిని వివరించారు.నర్సిరెడ్డిని గెలిపించడం ద్వారా ఉపాధ్యాయ వర్గానికి ప్రభుత్వ విద్యారంగ రక్షణకు అండగా ఉంటారని కోరుతూ మొదటి ప్రాధాన్యతా ఓటుని నాలుగో నెంబర్ గడిలో( 1) వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ అధ్యక్షులు భూషణ్ రాజు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి



నంద్రు వెంకటేశ్వరరావు, నాయకులు నీలం అజయ్,సూర్యనారాయణ,ఎం నాగేశ్వరరావు,ఎం రవికుమార్,సత్య నారాయణ,కుటుంబరావు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిజాయితీగల ఆఫీసర్ ఏవో సాయి శాంతన్

**కుమార్ లంచం కోసం ఆశించే వ్యక్తి కాదు**

**రైతుల పక్షపాతి సాయి శాంతన్**

**ఎసిబి రైడ్‌పై అధికారులు పూర్తిస్థాయిలో లోతైన విచారణ చేపట్టాలి**

**సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్**




**అశ్వాపురం ఫిబ్రవరి 21 నవభూమి:** అశ్వాపురం మండలంలో ఏవో సాయి శాంతన్ పై ఏసీబీ దాడి జరగడం దురదృష్టకరమని, మండల వ్యవసాయ శాఖ అధికారిక రైతుల పక్షపాతిగా 24 గంటల పాటు రైతులకు సేవలు అందిస్తున్న ఏవో సాయి శాంతన్ పై కొందరు కావాలనే కుట్రపూరితంగా పన్నాగంతోనే ఏసీబీ రైడ్ జరిగిందని, మండలంలో మంచి అధికారిని ఎలా అభాసిపాలు చేయడం దురదృష్టకరమైన విషయమని రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సూచనలు సలహాలు చేయడంలో ఏవో సాయి శాంతన్ ముందుండి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి రైతుకు అన్ని విషయాలను అర్థమయ్యేలా తెలియపరిచే అధికారి, ఆయనకు ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ తెలియజేశారు, ఈ ఘటనపై ఏసీబీ పూర్తిగా న్యాయవిచారణ జరపాలని, లేనియెడల అశ్వాపురం మండలం ఉన్న రైతులందరినీ వేదికగా ఏర్పరచుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు

# కిడ్నీ బాధితునికి ఆర్థిక సహాయం అందించిన దొండపాటి



**జూలూరుపాడు,ఫిబ్రవరి 21(నవభూమి ప్రతినిధి) :**-మండలపరిధిలోని కాకర్ల గ్రామంలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న నారకట్ల శ్రీను ఆర్థిక లేమితో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారనే విషయం హైదరాబాద్ లో ఉంటున్న కాకర్ల గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి శ్రీనివాస రావు (వాసు) దృష్టికి తీసుకెళ్ల గా గురువారం తన తల్లి దండ్రులను పరామర్శించడానికి స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా శుక్రవారం బాధితునికి ఆర్థిక సహాయాన్ని స్థానిక పెద్దల ద్వారా అందించారు. బాధితుడు నారకట్ల శ్రీను వాసు కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే కాకుండా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను సాధ్యమైనంత వరకు కృషిస్తారు.ఈ విషయం ఆయన మానవతా నైజానికి మచ్చు తునక.ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు, మిర్యాల ఫ్రాన్సిస్,మంద గోపయ్య,మిరియాల వెంకన్న,కిన్నెర భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ గురుకుల కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తా

- పెండింగ్ డిఏలు క్లియర్ చేయిస్తా
- పూల రవీందర్







**పాల్వంచ ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** ఆశ్రమ, గురుకుల, కేజీబీవీల్లోని ఉపాధ్యాయుల సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తానని ఖమ్మం వరంగల్ నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్ గారు హామీ ఇచ్చారు. డిఏలు సహా పెండింగ్ బిల్లులన్నీ క్లియర్ అయ్యేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానని వెల్లడించారు. రాష్ట్రంలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తానన్నారు. సమగ్ర శిక్షలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది, గిరిజన సంక్షేమశాఖ పరిధిలో పనిచేస్తున్న సిఆర్టీలను రెగ్యులర్ చేయించడంతోపాటు బేసిక్ పే విధానాన్ని అమలు చేసేలా శక్తి వంచన లేకుండా పని చేస్తానన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ, బూర్గం పహాడ్, భద్రాచలం మండలాల్లోని పలు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలు, కేజీ బీవీలు, మోడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, పలు కళాశాలలకు వెళ్లారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులను కలిసి తనకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. తాను పదవిలో ఉన్నా లేకున్నా ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రులతో మాట్లాడి కృషి చేశానన్నారు. పని చేసే తనను మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జిల్లాలోని టీచర్స్ జేఏసీ నేతలతో పూల రవీందర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ, ఉపాధ్యాయుల హక్కులను కాపాడేందుకు శక్తి వంచన లేకుండా పని చేశాను, చేస్తాను అన్నారు. గత మూడు దశాబ్దాలుగా ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కొట్లాడానన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ ఉపాధ్యాయ జేఏసీ చైర్మన్ గా వ్యవహరించి, సకల జనుల సమ్మె లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అప్పటి ముఖ్యమంత్రిని ఒప్పించి ఓడి సౌకర్యం కల్పించానన్నారు. రెండుసార్లు ప్రభుత్వంతో చర్చించి ముఖ్యమంత్రిని మెప్పించి మెరుగైన పి ఆర్ సి ఇప్పించడంలో కీలక పాత్ర పోషించానన్నారు. గత ఆరు సంవత్సరాల క్రితమే పండిట్, పీఈటీల అప్‌గ్రేడేషన్ జీవోలు సాధించానన్నారు. కొన్ని ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు జీర్ణించుకోలేక వాటిని అడ్డుకున్నారని ఆరోపించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేసే మహిళా సిఆర్టీలకు 12 నెలల వేతనాలను ఇప్పించడంలో శక్తి వంచన లేకుండా పనిచేసినట్లు పూల రవీందర్ తెలిపారు. ఇందుకోసం కేంద్ర మంత్రి ప్రకాష్ జగదేకర్ కలిసి ఒప్పించి ఇప్పించానన్నారు. ప్రసూతి సెలవులు ఇప్పించేలా రాష్ట్ర ప్రభుతాన్ని ఒప్పించానన్నారు. చైల్డ్ కేర్ లీవ్ 90 రోజుల నుంచి రెండు సంవత్సరాలకు పెంచేలా చేయడంతో పాటు పదవీ విరమణ పొందే వరకు వర్తింపజేసేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసి 30 శాతం కాంట్రాక్టు ఉద్యోగులకు ఫిట్మెంట్ అందేలా చేశానన్నారు. ఈ మధ్యకాలంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు వేతనాలు, ఆర్థికేతర అంశాలు ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం చేసి ఒప్పించానని త్వరలో ఉత్తర్వులు ఇప్పిస్తానని తెలిపారు. సాంఘిక, గిరిజన, వెనుకబడిన తరగతులు, మైనారిటీ, గురుకుల సంక్షేమ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులకు పదోన్నతులు కల్పించడంతోపాటు ఉదయం 9 గంటలకు పాఠశాలలు ప్రారంభమయ్యేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తానన్నారు. బహుజన ఉపాధ్యాయులు బలపరిచిన సంఘాల మద్దతుతో ప్రచారంలో ముందుకు పోతున్నానని చెప్పిన పూల రవీందర్ ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు చూస్తుంటే తొలి ప్రాధాన్యత ఓటు లోనే విజయం సాధించే అవకాశం కనిపిస్తుందన్నారు. శాసన మండలి సభ్యునిగా ఎన్నికైన తర్వాత ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు, 010 పద్దు కింద వేతనాలు ఇప్పించే బాధ్యత తీసుకుంటానని, పెండింగ్ డీఏలు, పెండింగ్ బిల్లులు క్లియర్ చేయించేందుకు కృషి చేస్తానన్నారు. నల్లగొండ- ఖమ్మం- వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న తనకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి, మంచి విజయాన్ని అందించాలని ఉపాధ్యాయులను, ఉపాధ్యాయ సంఘాలను పూల రవీందర్ అభ్యర్థించారు. ఈ సమావేశంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరి జయ బాబు, భద్రాద్రి జిల్లా కోశాధికారి జే వెంకటేశ్వర్లు, టీ డబ్ల్యూ టి యు జిల్లా అధ్యక్షులు సర్వేశ్వర రావు, పిఆర్టియు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కే .శ్రీనివాస్, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ ప్రభాకరరాజు, బీసీ సంఘం నాయకులు సంఘం వీరన్న పాల్గొన్నారు

## సహనం సదాచారం సానుభూతి

# అలవర్చుకునే శిక్షణ ఇస్తాయి..రంజాన్ ఉపవాసాలు

- షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు



**కొత్తగూడెం ఫిబ్రవరి 21 నవ భూమి ప్రతినిధి:** పవిత్ర శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా కొత్తగూడెం మున్సిపాలిటీ 12 వ వార్డులోని" మస్జిద్ ఏ ఆలి " లో ప్రసంగం చేస్తూ, హృదయ ప్రక్షాళన చేసి,మంచి మానవతా విలువలు పెంచి సమాజం లో సోదర భావం పెంచడానికి ప్రతి సంవత్సరం నెల రోజులు రంజాన్ ఉపవాస దీక్ష తప్పని సరి చేయబడ్డాయని అన్నారు. సృష్టి కర్త అయిన దేవుడు ఒక్కడే అని, మానవులంతా ఆదాం హవ్వాల సంతానం అని, పరస్పరం సోదరులని బోధించే ఖురాన్ అవతరించిన నెల రంజాన్ నెల. రంజాన్ ఉపవాసాలు, దైవభీతిని, ఎన్ని కష్టాలు బాధలు వచ్చిన ఓర్చుకునే సహనం గుణాన్ని, ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకంగా తెలుసుకుని పేదవారికి సహాయం చేసే దానా గుణాన్ని అలవర్చుకునే శిక్షణ కోసం అని అన్నారు.ఉపవాసాలు పాటిస్తూ, అబద్దాలు ఆడటం, సాటి మానవులను మోసం చేయడం, అధర్మ పనులు చేస్తే అలాంటి వారి ఉపవాసాలు అల్లాహ్ వద్ద ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు అని ప్రవక్త ముహమ్మద్ (స) తెలిపారు అని అన్నారు. ఈ నెల రోజులు సకల చెడులకు దూరంగా ఉంటూ, రాత్రులు ఖురాన్ పారాయణం చేస్తూ, ఖురాన్ బోధనలకు అనుగుణంగా జీవించాలని కోరారు. ఈ సందర్భంగా భారత దేశంలో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, శాంతి సామరస్యాలతో జీవించాలని ప్రార్థన చేసారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షుడు జైనులాబుద్దీన్ బాబా భాయ్, మస్తాన్,. జావిద్ , అఫ్జల్ , కలీం తదితరులు పాల్గొన్నారు.

# ఆటోల్లో ప్రయాణించే వారికి పూర్తి భద్రత

## భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యం: అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి





**అశ్వాపురం ఫిబ్రవరి 21 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు డ్రైవర్స్ తో శుక్రవారం భద్రాది కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి సూచనల మేరకు మండలంలోని ఆటోల యజమానుల నుంచి అవసరమైన డాక్యుమెంట్ల సమాచారం సేకరించి డిజిటలైజేషన్ చేసిన సమాచార యాప్ స్టిక్కర్లను ఆటో డ్రైవర్ వెనకాల అంటించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించేందుకు పోలీసు యంత్రాంగం పని చేస్తున్నదని, మండలంలో ఆటోలో ప్రయాణించే వారికి పూర్తి భద్రత, భరోసా కల్పించడమే పోలీసుల లక్ష్యమని అన్నారు. ప్రయాణికులతో దురుసుగా ప్రవర్తించొద్దని డ్రైవర్లకు సూచించారు. ఆటో ఎక్కగానే ప్రయాణికులు డ్రైవర్ వెనకాల అంటించిన స్టిక్కర్‌ను ఫొటో తీసి పెట్టుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని ఘటన జరిగితే వెంటనే ఆ ఫొటోను పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందిస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు రాత్రి సమయాల్లో ఆటో డ్రైవర్లుఅధిక మొత్తం వసూలు చేసిన మార్గమధ్యంలో వదిలేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఆటో యజమానులు ఆటో ఆర్ సి డ్రైవర్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కంపల్సరీ పత్రాలు కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం ఎస్ఐ షేక్ సైదా రాహుఫ్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానంతో ఎంతో మందికి స్ఫూర్తిదాత రవీంద్ర పబ్లిక్ స్కూల్ హెచ్ఎం



**అశ్వాపురం ఫిబ్రవరి 21 నవభూమి:** అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర కాన్వెంట్ ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఆపదలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి ఆపదలో ఆదుకుంటున్నాడు ఆ ప్రధానోపాధ్యాయుడు. వివరాల్లోకి వెళితే అశ్వాపురం మండలం రవీంద్ర పబ్లిక్ పాఠశాల ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ భద్రాచలం జయ భారతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పెసెంట్ కి రక్తం కావాలని అడిగిన వెంటనే స్పందించి రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచాడు. 16వ సారి రక్తదానం చేసిన అశ్వాపురం మండలవాసి అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తూ ఆపదలో ఉన్న ఎంతో మందికి రక్తదానం చేసి ఆపదలో ఆదుకుంటున్నాడు. తనది ఓ పాజిటివ్ బ్లెడ్ గ్రూప్ అని.. ఇప్పటి వరకు దాదాపు చాలా మందితో రక్తదానం చేయించానని, సేవాదృక్పథంతో అర్హులైన ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలని ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ కోరుతున్నారు.

# జూలురుపాడులో బర్డ్ ఫ్లూ సోకి మరణించిన కోళ్లు

## ■ ఆందోళన చెందుతున్న పౌల్ట్రీ నిర్వాహకులు





**జూలూరుపాడు,ఫిబ్రవరి 21(నవభూమి ప్రతినిధి):**-గత కొన్ని రోజులుగా తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఏ పి లో ఏలూరు,ఎన్ టి ఆర్ జిల్లాలో పౌల్ట్రీలలో కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకి లక్షల సంఖ్యలో చనిపోతున్నట్లు వార్తలు రావడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై రాష్ట్ర సరిహద్దులలో చెక్ పోస్టులలో ఆంధ్రా నుంచి రవాణా అవుతున్న కోళ్లను తిప్పి పంపుతున్నారు.జిల్లాలో అక్కడక్కడ కొన్ని సంఘటనలు వెలుగు చూడటం, కొన్ని చేపల చెరువులలో పెద్ద మొత్తంలో చని పోయిన కోళ్ళు,వ్యర్థాలు దర్శనమిచ్చాయి. అప్రమత్తమైన అధికారులు నివారణా చర్యలకు పూనుకున్నారు. మండల కేంద్రంలో కొన్ని రోజులనుండి తమ పౌల్ట్రీ లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని పౌల్ట్రీ రైతులు,నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. శుక్రవారం మండలంలోని అనుకున్నంత అయింది.సాయిరాం తండా సమీపంలో గల ఓ రైతుకు చెందిన పౌల్ట్రీ లో పెద్ద సంఖ్యలో కోళ్లు మృత్యువాత పడ్డాయి.పౌల్ట్రీ నిర్వాహకుల అక్కడ పనిచేస్తున్న కూలీల తో పౌల్ట్రీ పరిసర ప్రాంతంలోనే పెద్ద గోతిని తీసి చనిపోయిన కోళ్ల ను గంపల ద్వారా మోసుకెళ్లి గోతిలో పడవేసి మట్టితో పూడ్చి పెట్టారు.సుమారు తొమ్మిది వేల కోళ్లను పెంచే సామర్థ్యం గల పౌల్ట్రీ లో గతంలో ఇలాంటి సంఘటన చోటు చేసుకోలేదని అక్కడ పనిచేసే కూలీలు చెబుతున్నారు.మృతవాత పడిన కోళ్లు సుమారు 30 రోజుల వ్యవది ఉండి కేజీ,కేజీన్నర బరువుతో ఉంటాయని వారు తెలుపుతున్నారు.ఈ కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకి మరణించాయా ? లేదా అనేది తెలియాల్సి ఉంది.బర్డ్ ఫ్లూ తో ప్రజలు భయపడి చికెన్ తినడానికి భయపడుతున్నారు.దీనితో చికెన్ వ్యాపారాలు లేక దిక్కులు చూస్తున్నారు.లక్షలాది రూపాయల వ్యయంతో పౌల్ట్రీ ని ఏర్పాటు చేసి కోళ్ల పెంపకాన్ని చేపట్టామని,ఈ విధంగా కోళ్లు మృత్యువాత పడుతుండడంతో ఆర్థికంగా తీవ్ర నష్టం చవి చూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ఆరోగ్యం పట్ల ప్రభుత్వ పశు సంవర్ధక శాఖ అధికారులు జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేస్తున్నారు.

# అక్రమార్కుల భరతం పడతున్న యస్ఐ బాదావత్ రవి

## ■ ఇసుక తోలకంపై సీరియస్ వున్న పోలీస్ శాఖ



**జూలురుపాడు,ఫిబ్రవరి 21(నవభూమి ప్రతినిధి):**-రాష్ట్రంలో ఇష్టానుసారంగా ఇసుక తోలకం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి మానవాళికి తీవ్ర నష్టం కలిగిస్తూ గృహనిర్మాణం చేస్తున్న సామాన్యులకు ధరా ఘాతంతో కునారిల్లుతున్న వారి సమస్యలు తీర్చటానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిద్దు బాటు చర్యల కు పూనుకొని అక్రమార్కులపై కఠినమైన చర్యలకు జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్,యస్ పి క్షేత్ర స్థాయిలో పర్యటించి మండల స్థాయి అధికారులను అప్రమత్తం చేశారు.దానిలో భాగంగా గత మూడు రోజులుగా స్థానిక యస్ ఐ బాదావత్ రవి సారథ్యంలో పోలీసులు మండలంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న అక్రమార్కుల భరతం పడుతూ కేసులు నమోదు చేస్తూ,వాహనాలను సీజ్ చేస్తూ ఇసుక దొంగల వెన్నులో వణుకు పుట్టిస్తున్నారు. శుక్రవారం అక్రమ ఇసుక తోలకాలు జరుపుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసిన ఘటన మండల పరిధిలో గల బేతాలపాడు గ్రామంలో జరిగినది. పోలీసుల వివరాల ప్రకారం చింతల తండా గ్రామానికి చెందిన భూక్య రాందాస్ అనే వ్యక్తి ఒక జెసిబి ని లీజుకు తీసుకొని బేతాళ పాడు పంచాయతీకి చెందిన ట్రాక్టర్ యజమానులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తానని ఆశ చూపి ఐదు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను పంతులు తండా గ్రామ శివారులో గల పెద్ద వాగు నుండి అక్రమంగా రవాణా చేస్తుండగా ఉదయం 5 గంటల సమయంలో పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఒక జెసిబి ఐదు ట్రాక్టర్లను స్వాధీన పరుచుకుని జెసిబి బ్రోకర్ భూక్య రాందాస్, జెసిబి డ్రైవర్ పగడాల వేణు,ట్రాక్టర్ డ్రైవర్లు దారావత్ రాందాస్,నునావత్ బీమా,గుగులోతు సంపత్,గుగులోతు సక్రు,ట్రాక్టర్ యజమానులైన బానోతు లక్ష్మణ్,బానోతు కస్నా,బానోత్ అనిత అనే వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాదావత్ రవి కేసు తెలియ జేశారు.

# ముగ్గురు మంత్రులకు శైలో బంకర్ బాధితుల గోడు పట్టదా

## ■ బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి



**సత్తుపల్లి, నవభూమి, ఫిబ్రవరి 21 :** జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులకు శైలో బంకర్ బాధితుల గోడు పట్టదా అంటూ భారతీయ జనతా పార్టీ నాయకుడు పొంగులేటి సుధాకర్ రెడ్డి ప్రశ్నించారు. 12 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్న శైలో బంకర్ బాధితులను సుధాకర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అంబేద్కర్ నగర్ ప్రజలు చేస్తున్న పోరాటానికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని అభయమిచ్చారు. శైలో బంకర్ నాసిరకంగా నిర్మాణం చేపట్టడం వలనే బొగ్గు కాలుష్యం తీవ్రమైందన్నారు. రెండు సంవత్సరాలు గడవక ముందే బంకర్ నుండి తీవ్రమైన దుమ్ము దూళి వస్తుండడం సింగరేణి అధికారులకు తెలియనిది కాదన్నారు. మండల పరిధిలోని కిష్టారం గ్రామ ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యల కోసం సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని అంబేద్కర్ నగర్ ప్రజలకు ప్రత్యామ్నాయ జీవన మార్గాలు చూపాలన్నారు. శైలో బంకర్ బాధితులైన కిష్టారం గ్రామ ప్రజలు గత 12 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతున్నా సింగరేణి అధికారుల్లో చలనం లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. శైలో బంకర్ బాధిత ప్రజలకు న్యాయం చేయకపోతే సింగరేణి యాజమాన్యంపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళతామని సింగరేణి అధికారులను హెచ్చరించారు. కాలుష్యం కారణంగా బంకర్ నుండి వెలబడుతూ ఉన్న దుమ్ము ధూళి తో కిష్టారం గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్తానని అంబేద్కర్ నగర్ ప్రజలకు సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవీ రమేష్, సన్నె ఉదయ్ ప్రతాప్, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, నాయుడు రాఘవరావు, మట్టా ప్రసాద్, పడిగల మధుసూదన్ రావు, సత్తుపల్లి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బానోతు విజయ్, రాంబాబు, రఘునాథరెడ్డి, నల్లమోతు నాని, వినయ్ తదితరులు పాల్గొన్నారు

# బిపిఈడి కళాశాలలో జాబ్ మేళా

### ఈడేన్ స్పోర్ట్స్ బెంగళూరు

### ఖమ్మం శ్రీ చైతన్య సౌజన్యంతో

**ఖమ్మం, నవభూమి, ఫిబ్రవరి 21:** నగరంలోని కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల విద్యార్థులకు బెంగళూరుకు చెందిన ఈడెన్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. స్థానిక కళాశాలలో శుక్రవారం జరిగిన క్యాంపస్ సెలక్షన్స్ లో ఆ సంస్థ నిర్వాహకులు వి నాగబాబు, శేఖర్, డేవిడ్ పాల్గొని విద్యార్థుల్లో నైపుణ్యాన్ని మౌకికంగా పరీక్షించారు. నైపుణ్యం ఆధారంగా 20 మందిని ఎంపిక చేసినట్లు ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ రవి కుమార్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఈడెన్ స్పోర్ట్స్ సంస్థకు చెందిన బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వంటి ప్రధాన నగరాల్లో ఉపాధి అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. క్యాంపస్ ఎలక్షన్స్ విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని ఇటువంటి అవకాశాన్ని కల్పించిన ఈడెన్ స్పోర్ట్స్ నిర్వాహకులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను అభినందించారు. కళాశాల అధ్యాపకులు డాక్టర్ పేరెల్లి కోటి, పి మధు తదితరులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో.. స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో పీజీ విద్యార్థులకు ఖమ్మం శ్రీ చైతన్య విద్యా సంస్థల ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ రవికుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శర్మ, ఏవో కృష్ణారావు పాల్గొని తమ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు అర్హులైన విద్యార్థులను అర్హత, నైపుణ్యం ఆధారంగా తొమ్మిది మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పీజీ కళాశాల అధ్యాపకురాలు, సెలక్షన్ కమిటీ కోఆర్డినేటర్ లక్ష్మీ హరిత తదితరులు పాల్గొన్నారు.












# వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు

- సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు
- ఆరెకోడులో అట్టహాసంగా ఏఐకేఎస్ మూడవ మండల మహాసభ
- 21 మందితో మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక







**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 21:** పాలకులు కార్పోరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నేడుతున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు గ్రామంలో ఏఐకేఎస్ (తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం) మూడవ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. తొలుత అక్కడి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐకేఎస్ జెండాను రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏలూరు భాస్కర్, మామిడి సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో భాగం మాట్లాడారు. బిజెపి ప్రభుత్వం ఏర్పడి ప్రధానిగా మోడీ బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రైతుల గోస వర్ణనాతీతంగా మారిందన్నారు. మూడోసారి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసి అదే ఒరవడిని కొనసాగిస్తూ కార్పోరేట్ శక్తులకు అంబానీ, అధానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించాలని స్వామినాథం చేసిన సిఫారసులను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు రైతు సంక్షేమ పథకాలు ఎటువంటి కొర్రీలు లేకుండా అమలు జరిగాయన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమల్లో అనేక నిబంధనలు పెట్టి ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు. రైతుల హక్కులు, ప్రాజెక్టులు, సిపిఐ అనుబంధ సంఘమైన ఏఐకేఎస్ పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. అనంతరం 21 మందితో రైతు సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మామిడి సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, ఉప్పుగుండ్ల ప్రభాకర్, జంగాల ఉపేందర్, కార్యదర్శిగా ఏలూరి భాస్కర్, సహాయ కార్యదర్శిగా బానోతు సీతారాం, వెన్నం భాస్కర్, శీలంశెట్టి ధనమూర్తి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా పాసంగుల చంద్రరావు ఎన్నికయ్యారు. అలాగే ఖమ్మంలో మిర్చి బోర్డు ఏర్పాటు, సాగునీరు ప్రాజెక్టులు నిర్మాణం, రుణమాఫీ, రైతు భరోసా, రైతు కూలీలకు 12000 ఇందిరమ్మ భరోసాను అమలు చేయాలని తీర్మానాలను ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిడకంటి వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బానోతు రాకోటి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎడ్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పగిళ్ల వీరభద్రం, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మాజీ ఎంపీపీ సైదులు మాజీ ఎంపీటీసీ బానోతు రామ్మూర్తి, ఏఐవైఎఫ్ యువజన సంఘం నాయకులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి , మామిడాల కిరణ్, పొన్నగంటి అఖిల్, ఇతర శాఖల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రియల్ ఎస్టేట్‌కు జీవం పోశారు

- హైదరాబాద్ తర్వాత రియల్ ఎస్టేట్లో ఖమ్మంని అగ్రగామిగా నిలబెడతాం
- గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో రియల్ ఎస్టేట్ కుదేలయింది
- విలేకరుల సమావేశంలో ఖమ్మం బిల్డర్స్, రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు





**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 21:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో కుదేలైన రియల్ ఎస్టేట్ కు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జీవం పోశారని ఖమ్మం బిల్డర్స్ రియల్ ఎస్టేట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల టిసివి రెడ్డి ఫంక్షన్ హాల్లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. తొలుత అక్కడ ఏర్పాటుచేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం సమావేశంలో మాట్లాడారు. ఎనిమిది సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ కుదేలు కావడంతో వ్యాపారులు ఆర్థిక ఇబ్బందులతో అల్లాడిపోయారన్నారు. కోట్ల రూపాయల డబ్బులు పెట్టి కొనుగోలు చేసి నిబంధనల మేరకు వెంచర్ ఏర్పాటు చేసినప్పటికీ, తమ ఫ్లాట్లను తాము అమ్ముకోలేక తీవ్ర ఇక్కట్లు పడ్డామన్నారు. 2020 ఆగస్టులో రిజిస్ట్రేషన్ చేయొద్దని గత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. దీనిపై వ్యాపారులు ఆందోళన చేయగా మంత్రి కేటీఆర్ ఎల్ఆర్ఎస్ కట్టుకుంటే చేస్తామని చెప్పడంతో 1200 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. అయినప్పటికీ పరిష్కారం దొరకకపోవడంతో హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకుంటే వారు సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే తెచ్చి అడ్డంకులు సృష్టించారన్నారు. ఈ అడ్డంకులతో బిల్డర్ రంగం కూడా దెబ్బతిని కూలీలకు పని దొరక్కుండా పోయిందన్నారు . రియల్ ఎస్టేట్ అంటే ఉపాధి లేని వారికి ఉపాధి కల్పించడంతోపాటు ఓ సొంతింటి కల నెరవేర్చుకోవాలనే వారి సౌదంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది ఎదురుచూపులకు మంత్రి పొంగులేటి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రియల్ ఎస్టేట్ అంటే వ్యాపారం మాత్రమే కాదు, ఎందరికో ఉపాధి నిచ్చే వృత్తి అని తలిచి స్వయంగా మా సమస్యలను విని పరిష్కారం చేయించి చీకట్లో ఉన్న మాకు మంత్రి వెలుగులు నింపారన్నారు. మంత్రి చూపిన ఈ చొరవతో హైదరాబాద్ తర్వాత రియల్ ఎస్టేట్లో ఖమ్మం ని అగ్రగామిగా నిలబెడతామన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు తుంపల కృష్ణమోహన్, గౌరవ సలహాదారులు గరికపాటి ఆంజనేయ ప్రసాద్, క్రెడై అధ్యక్షులు బండి జై కిషోర్ ఖలీల్, ఖాదర్, మన్నేటి నాగేశ్వరరావు, షాబాదు మాధవరెడ్డి, ఉప్పుగుండ్ల నవీన్, కారం శ్రీను, లక్ష్మణ్ నాయక్, ఎస్.కె కాసిం, పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఏజెంట్లు పాల్గొన్నారు.

# భవిత కేంద్రాలు దివ్యాంగులకు వరంలాంటివి

### జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్

**పాల్వంచ ఫిబ్రవరి 21 నవభూమి ప్రతినిధి:** దివ్యాంగ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తుగా భవిత కేంద్రాలు ఉపయోగపడుతు న్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. పాల్వంచ లోని భవిత కేంద్రాన్ని ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రంలో అందించిన ఫిజియో థెరపి ద్వారా మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పలువురు అధికారులు







# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 21:** మండల పరిధిలోని జమలాపురం బాలాజీ భవన్ కళ్యాణ మండపంలో జమలాపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తల్లాపురెడ్డి వెంకటరామిరెడ్డి కుమార్తె వివాహ వేడుకకు మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు హాజరై వధూవరుల ను దీవించారు.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరెడ్డి,బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు,గుడేటి బాబురావు,శీలం వెంకటరామి రెడ్డి,షేక్ జానీ భాషా,బాణావత్ శ్రీనివాసరావు, నన్నపనేని రామారావు,రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి, కర్నాటి సుధాకర్ రెడ్డి,వేమిరెడ్డి వెంకటరెడ్డి,యరమల శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించా

# సంపూర్ణ ఆరోగ్యంతో పేదరిక నిర్మూలన సాధ్యం

- ఐకెపి డిపిఎం మోహన్. మండల మహిళా సంఘాల సభ్యులతో సమావేశం





**చేగుంట ఫిబ్రవరి 22 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం మండల సమైక్య ఐకెపి ఆధ్వర్యంలో మహిళలకు శిక్షణ కార్యక్రమం సంపూర్ణ ఆరోగ్యం ఉన్నప్పుడే పేదరిక నిర్మూలన లక్ష్యం సాధ్యమవుతుందని ఐకేపీ డి పీఎం పేర్కొన్నారు. పిల్లలు పోషణ బాలింత తల్లులకు చిన్న పిల్లలకు జీరో నుండి ఆరు సంవత్సరాల వయసు వారికి రక్తహీనతకు ఎలాంటి పోషణ అందించాలి దానిపైన అవగాహన నిర్వహించారు శుక్ర వారం మండల సమాఖ్య కార్యాలయంలో ఆరోగ్యం, పోషణ కొరకై ప్రత్యేక సమావేశాల నిర్వహణ అనే అం శంపై జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడా రు. మహిళా సంఘాల్లో ఆరోగ్యం, పౌష్టికాహారం పై సంపూర్ణ అవగాహన కల్పించా లని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని వీటి నిర్వహణకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు
మండల మహిళల్ చేయవలసి ఉంటుందని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఏపి ఎం లక్ష్మీనరసమ్మ సీసీ లు రామస్వామి, గడ్డం స్వామి, శ్వేత సిబ్బంది ధనలక్ష్మి, అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షురాలు, వివోఏలు, సి ఏ లు పాల్గొన్నారు

# మా ప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధం.. సెల్ టవర్ వేయనివ్వం

- 10 వార్డు నర్స్ ఖేడ్‌లో ఏకలవ్యుల స్థానికుల ఆందోళన
- ఎంపీ రఘునందన్ రావు దృష్టికి తీసుకెళ్లిన బాధితులు
- ప్రజలకు వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్
- పనులు నిలిపివేయాలని ఆదేశించిన ఎంపీ



**మెదక్ ప్రతినిధి నవభూమి-** మాప్రాణాలైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం కానీ సెల్ టవర్ వేయనివ్వమని ఏకలవ్యాలు ఆందోళన చేపట్టారు. ఏయిర్ టెల్ సంస్థ నిర్వాహకులు మెదక్ పట్టణంలోని నర్స్ ఖేడ్ కాలనీ లో ఇళ్లమధ్య ఏర్పాటు చేస్తున్న సెల్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అడ్డుకున్నారు. అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూబిష్మించుకూర్చున్నారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండేల నర్సింలు మాట్లాడుతూ సెల్ టవర్ విషయమై గత కొంత కాలంగా ఆందోళన చేస్తున్నామన్నారు. అధికారులను కలిసి మా కాలనిలో సెల్ టవర్ నిర్మాణం చేయొద్దంటూ పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేశామన్నారు.టవర్ వేస్తే దాని ద్వారా వచ్చే రెడీయేషన్ తో కాలనీ ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయన్నారు.కంపెనీనిర్వాహకులు పోలీసులను పెట్టి మరీ సెల్ టవర్ ఏర్పాటు చేయించడం తగదన్నారు. టవర్ ఏర్పాటు విషయమై స్థానికంగా ఉన్న ఎంపీ రఘునందన్ రావు దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎంపీ ప్రజామోదానికి వ్యతిరేకంగా పనిచేయొద్దంటూ అధికారులకు వార్నింగ్ ఇచ్చారు.సెల్ టవర్
పనులు వెంటనే నిలిపివేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో స్థానికులు చింతల రమేష్, వనం యేసయ్య, కండేలా రాములు, గంగాధర్, గోపయ్య, పాపయ్య, పోచయ్య, నాగరాజు, నవీన్, దాసు, సూరి, యేసు లతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న భీం భరత్

- ఆలయ నిర్మాణానికి 50 వేల విరాళం అందజేసిన
- చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ భీంభరత్





**చేవెళ్ల, ఫిబ్రవరి 21 నవభూమి :** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం దామర్లపల్లి ఉమ్మడి గ్రామపంచాయతీపరిధిలోని లింగారెడ్డిగూడ, సాయి రెడ్డిగూడ గ్రామాల్లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి వారిని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ ప్రత్యేకంగా దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఆలయ నిర్మాణానికి తనవంతు సహాయంగా 50,000/- రూపాయలను విరాళంగా ఇచ్చారు . అదేవిధంగా ఆలయానికి వెళ్లే రోడ్డు నిర్మాణానికై ప్రభుత్వంతో మాట్లాడీ రోడ్డు పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ షాబాద్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పామెన నర్సింలు, డిసిసి ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంటా రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరిమల్లేష్ , సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు గౌడ్, జాంగిర్ వీరితోపాటు గ్రామస్తులు శేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , లక్ష్మయ్య వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, విట్టలయ్య యాదిరెడ్డి, ముత్యాల్ రెడ్డి,మహేందర్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి మధుసూదన్ రెడ్డి, బోకుల రవీందర్,నందు మరియు తదితరులు పాల్గొన్నారు.